# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 310, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 22- జనవరి - 2025

## మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది...

## భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనిపిస్తోంది

### అమరావతిలో జీఎల్ సీ సెంటర్... దావోస్ లో ప్రకటించిన సీఎం చంద్రబాబు

- దావోస్‌లో సీఎం చంద్రబాబు రెండో రోజు వరుస భేటీలు
- సీఐఐ సెంటర్ ను అమరావతి తీసుకువస్తున్నామన్న చంద్రబాబు
- భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి
- టాటా గ్రూప్ సహకారంతో జీఎల్ సీ ఏర్పాటు
- ఒక్కరోజే 15కు పైగా సమావేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి భేటీలు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు దావోస్ లో పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ముమ్మరంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. అమరావతిలో టాటా గ్రూప్ సహకారంతో భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) గ్లోబల్ లీడర్ షిప్ ఆన్ కాంపిటేటివ్ నెస్ కేంద్రం మిగతా..2లో

"గుణాత్మక విద్య దిశగా విద్యా వ్యవస్థలో మార్పులు, భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాల్లో సేవలు అందించేందుకు జీఎల్ సీ ఎంతో పేరున్న అంతర్జాతీయ, భారత సంస్థలతో కలిసి పనిచేస్తుంది. శిక్షణ, సలహాలు తదితర సేవల ద్వారా పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంపొందించడంపై దృష్టిసారిస్తుంది.

## ప్రపంచంలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దాం.. ప్రవాసీ తెలుగువారితో నారా లోకేశ్



2లో

- జ్యూరిచ్ లోని తెలుగు ప్రజలతో మంత్రి భేటీ
- రాష్ట్రంలో పరిశ్రమలు నిర్మించాలంటూ పిలుపు
- ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరిన మంత్రి

## జవాన్ కార్తీక్ మృతి పట్ల చంద్రబాబు, జగన్ సంతాపం



2

- సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో కార్తీక్ వీరమరణం
- కార్తీక్ మృతి వార్త కలచివేసిందన్న చంద్రబాబు
- కార్తీక్ ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ అన్న జగన్

## కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులు.. ఏపీ జవాన్ మృతి



2

- సోమవారం ఉగ్రవాదులు, జవాన్ల మధ్య ఎదురుకాల్పులు
- ఏపీ జవాను కార్తీక్ కు బుల్లెట్ గాయాలు
- చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస

## పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా

# తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు

### ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు

- స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55వ వార్షిక సదస్సు మూడు రోజుల పాటు
- ఈసారి సమావేశాల్లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్' అనే థీమ్ ను వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎంచుకుంది
- ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు
- అమెజాన్,యుని లివర్,స్కై రూట్ ఏరో స్పేస్,సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు
- ఈ నేపథ్యంలో దావోస్‌లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర అధికారులు సమావేశం




2లో

హైదరాబాద్ : రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దావోస్‌లో . వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తొలి రోజు ఆయన పాల్గొన్నారు. తొలి రోజున గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రి జయంత్? చౌదరి, మిగతా..2లో

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు.. గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




2లో

హైదరాబాద్ : విద్యుదుత్పత్తిలో బొగ్గు వినియోగం దాదాపుగా తగ్గినా, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం వల్ల బొగ్గు రంగం రాబోయే కొన్నేళ్లలో ఐదు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై రాష్ట్రాలు దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన ఓ జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరమని, 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అన్నారు. థర్మల్ పవర్ డిమాండ్‌లో 72 శాతం ఫలించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014తో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి 76 శాతం పెరిగి 2024 నాటికి 997 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. '2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ బొగ్గు ఉత్పత్తి విలువ దాదాపు రూ.1.86 లక్షల కోట్లు. మిగతా..2లో

## మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు: అమిత్ షా



2

- ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్
- మొత్తం 16 మంది మావోలు హతం
- దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామన్న అమిత్ షా

ఢిల్లీ : ఒడిశా-ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 14 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు కాల్చి చంపాయి.

## కిమ్ జోంగ్ ఉన్ ను గుర్తుకు తెచ్చుకున్న డొనాల్డ్ ట్రంప్





2

దక్షిణ కొరియాలో ఉన్న అమెరికా సైనికులతో మాట్లాడిన ట్రంప్

కిమ్ ఎలా ఉన్నారని ప్రశ్నించిన ట్రంప్

2019లో భేటీ అయిన ట్రంప్, కిమ్

## ఆర్జీ కర్ హత్యాచార కేసు: సీల్దా కోర్టు తీర్పుపై హైకోర్టును ఆశ్రయించనున్న మమత సర్కారు



2

ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషికి జీవితఖైదు

మరణశిక్ష పడకపోవడంపై మమతా బెనర్జీ అసంతృప్తి

కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ లో పిటీషన్ వేయనున్న ఏజీ

## కరోనాతో అనాథలైన చిన్నారులకు అండగా మోదీ సర్కారు..!

### ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్ ఏర్పాటు

- అనాథ పిల్లలకు అండగా నిలిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసింది
- దాదాపు 4,500 మంది అనాథ చిన్నారుల సంక్షేమానికి పీఎం కేర్స్ ఫండ్ రూ.346 కోట్లు ఖర్చు
- దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో



2లో

PM CARES
Prime Minister's Citizen Assistance and Relief in Emergency Situations Fund

న్యూఢిల్లీ : కరోనా మహమ్మారి ఓ పీడకలగా మిగిలింది. కోవిడ్-19 వైరస్ బారినపడి పలువురు మృతి చెందగా.. వారి పిల్లలు అనాథలుగా మారారు. వారి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్ ఏర్పాటు చేశారు. అనాథ పిల్లలకు అండగా నిలిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేసింది. ఈ పథకం కింద 4500 మంది లబ్ధిపొందుతున్నారు. కరోనాతో మిగతా..2లో

దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన 855 మంది చిన్నారులు లబ్ధి పొందుతున్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి 467 మంది, మధ్యప్రదేశ్ నుంచి 433 మంది చిన్నారులు లబ్ధిదారులుగా ఉన్నారు. ఇక దక్షిణ భారత్ నుంచి అత్యధికంగా తమిళనాడు నుంచి 426 మంది చిన్నారులు లబ్ధి పొందుతుండగా..ఆంధ్ర ప్రదేశ్ నుంచి 351 మంది లబ్ధిదారులుగా ఉన్నారు.

## ఆ కుటుంబాల మనోవేదనలే.. మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి




2లో

హైదరాబాద్: రాష్ట్రంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిదంటూ ఫైరయ్యారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని చెప్పారు.

## ఢిల్లీ ఎన్నికలు... మరో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ




2

బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను విడుదల చేసిన అనురాగ్ ఠాకూర్

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి రూ. 15 వేల ఆర్థికసాయం

అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఎన్నికల్లో గెలిచేందుకు ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను ఆకర్షించే హామీలను గుప్పిస్తున్నాయి.

## ప్రపంచంలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దాం..
# ప్రవాసీ తెలుగువారితో నారా లోకేశ్

అమరావతి : దప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేలా కలిసి పనిచేద్దామంటూ మంత్రి నారా లోకేశ్ ప్రవాసీ తెలుగు వారికి పిలుపునిచ్చారు. ఏపీ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలంటూ కోరారు. ఈమేరకు దావోస్ లో పర్యటిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ సోమవారం సాయంత్రం జ్యూరిచ్ లోని తెలుగు ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల నాటి సంగతులను గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ప్రవాసీలు చాలామంది రెండు నెలల పాటు సెలవు పెట్టి ఏపీకి వచ్చి కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలనను తరిమికొట్టేందుకు కలిసికట్టుగా పోరాడామని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ రాష్ట్రం కోసం పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని, రాష్ట్రాభివృద్ధికి మీవంతుగా పాటుపడాలని కోరారు. రాష్ట్రాభివృద్ధిలోనే కాదు రాజకీయంగా కూడా సలహాలు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ పాలనలో తాము దారితప్పుతున్నట్లు అనిపిస్తే సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత కూడా ప్రవాసీలపై ఉందన్నారు. ఏపీ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని నారా లోకేశ్ చెప్పారు. మనమంతా కలిసి వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. కలిసికట్టుగా శ్రమించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుందామని చెప్పారు. విదేశాల్లో ఉంటున్న వారిని ఎన్ఆర్ఐలుగా కాకుండా ఎంఆర్ఐ (మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్) గా భావిస్తామని చెప్పారు. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ వంటి తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్విస్ పారిశ్రామికవేత్తలను లోకేశ్ కోరారు. పదిహేను రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేయడంతో పాటు పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేస్తోందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

## జవాన్ కార్తీక్ మృతి పట్ల చంద్రబాబు, జగన్ సంతాపం

అమరావతి : జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులు.. ఏపీ జవాన్ మృతి

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులు మరో సైనికుడిని పొట్టనబెట్టుకున్నారు. సోమవారం ఉగ్ర వాదులకు, జవాన్లకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ జవాను చికిత్స పొందుతూ మంగళ వారం ఉదయం మృతి చెందారు. ఎక్కడికక్కడ పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసినా, కేంద్ర బలగాలతో నిరంతర పహారా కాస్తున్నా జమ్మూ రీజియన్ లో ఉగ్రమూకలు రెచ్చిపోతూనే ఉన్నాయి. ఉగ్రవాదుల కదలికలపై సమా చారంతో సోమవారం నార్త్ జమ్మూకశ్మీర్ లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలోనే ఉగ్రవాదులకు, జవాన్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన జవాను పంగల కార్తీక్ కు బుల్లెట్ గాయాలయ్యాయి. గాయపడ్డ కార్తీక్ ను తోటి సైనికులు హుటాహుటిన ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కాగా, చిత్తూరు జిల్లాలోని బంగారు పాల్యం మండలం రాగి మానుపెంట గ్రామానికి చెందిన పంగల కార్తీక్ 2017లో ఆర్మీలో చేరారు. కార్తీక్ మరణవార్తతో రాగి మానుపెంట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కార్తీక్ ఇటీవల దీపావళి పండుగకు ఇంటికి వచ్చి వారం రోజుల పాటు ఊరిలో సరదాగా గడిపారు. తిరిగి మే నెలలో ఇంటికి వస్తానని చెప్పి కార్తీక్ డ్యూటీకి వెళ్లారని గ్రామస్థులు తెలిపారు.

## మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు: అమిత్ షా

మొదటి పేజి తరువాయి

జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోలు హతమయ్యారు. దీంతో, మొత్తం 16 మంది మావోలు చనిపోయినట్టు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది గాలింపు జరుపుతున్నారు. మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉండొచ్చని అధికారులు చెపుతున్నారు. మరోవైపు ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ... మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు అని చెప్పారు. మన భద్రతాబలగాలకు ఇదొక గొప్ప విజయమని అన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని చెప్పారు. ఒడిశా, ఛత్తీస్ గఢ్ కు చెందిన బలగాలు, సీఆర్పీఎఫ్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయని తెలిపారు. దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని అన్నారు.

## ఢిల్లీ ఎన్నికలు...
# మరో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే మేనిఫెస్టోను ప్రకటించిన బీజేపీ... తాజాగా మరో మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని బీజేపీ తెలిపింది. పాలిటెక్నిక్, ఐటీఐలలో టెక్నికల్ కోర్సులు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు భీమ్ రావ్ అంబేద్కర్ స్టైఫండ్ పథకం కింద ప్రతి నెలా రూ. 1,000 చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తామని పేర్కొంది. యూపీఎస్సీ, స్టేట్ సివిల్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ. 15 వేల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విడుదల చేశారు. ఆప్ హయాంలో చోటుచేసుకున్న కుంభకోణాలు, అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ చెప్పారు. సంకల్ప్ పత్ర పార్ట్-1ను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలే విడుదల చేశారు. గర్భిణీ స్త్రీలకు రూ. 21 వేల ఆర్థికసాయం, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థికసాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లను రూ. 500కే అందించడం వంటివి తొలి మేనిఫెస్టోలో ఉన్నాయి. మరోవైపు బీజేపీ మేనిఫెస్టోపై ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందిస్తూ... బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య లభిస్తుందా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి ఉచిత విద్య లభిస్తోందని చెప్పారు. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రజలు గమనించాలని అన్నారు.ద

## కిమ్ జోంగ్ ఉన్ ను గుర్తుకు తెచ్చుకున్న డొనాల్డ్ ట్రంప్

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ తన పాత మిత్రుడు, ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ను గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రమాణస్వీకారం అనంతరం సైనికుల గౌరవార్థం జరిగిన బాల్ డ్యాన్స్ కార్యక్రమంలో ట్రంప్ పాల్గొన్నారు. తన భార్య మెలానియాతో కలిసి డ్యాన్స్ చేశారు. ఆ తర్వాత దక్షిణ కొరియాలో ఉన్న అమెరికా సైనికులకు శాటిలైట్ కాల్ చేశారు. దక్షిణ కొరియాలో ఉన్న సైనికులతో ట్రంప్ మాట్లాడుతూ... 'అక్కడ ఎలా ఉంది? కిమ్ జోంగ్ ఎలా ఉన్నారు? గతంలో ఆయనతో స్నేహ సంబంధాలు నెరిపాను. ఆయన ఒక పట్టాన మాట వినే రకం కాదు' అని అన్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2019లో వియత్నాంలో ట్రంప్, కిమ్ జోంగ్ ఉన్ భేటీ అయ్యారు. అయితే, అణ్వాయుధాలను వదిలేసే అంశంలో కిమ్ వెనక్కి తగ్గకపోవడంతో వీరి మధ్య చర్చలు విఫలమయ్యాయి. మరోవైపు ఒక సందర్భంలో కిమ్ అదృశ్యం అయ్యారు. 20 రోజుల తర్వాత బాహ్య ప్రపంచానికి కనిపించారు. అప్పుడు ట్రంప్ స్పందిస్తూ... కిమ్ ఆరోగ్యంగా తిరిగి రావడం సంతోషంగా ఉందని అన్నారు. బైడెన్ అధ్యక్షుడు అయిన తర్వాత ఉత్తర కొరియాతో అమెరికాకు దూరం పెరిగింది. కిమ్ కూడా అమెరికా పట్ల మరింత కఠిన వైఖరితో ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చినా... వ్యక్తిగతంగా ఎలాంటి చర్చలు జరపరాదని ఆయన భావిస్తున్నట్టు సమాచారం.

## ఆర్జీ కర్ హత్యాచార కేసు: సీల్దా కోర్టు తీర్పుపై
# హైకోర్టును ఆశ్రయించనున్న మమత సర్కారు



న్యూఢిల్లీ : దేశంలో సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్ కి కోల్ కతా సీల్దా కోర్టు జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. అతడు మరణించేవరకు జైల్లోనే ఉండాలని కోర్టు తీర్పు వెలువ రించింది. అయితే, ఈ తీర్పు పలు వర్గాలకు అసంతృప్తి కలిగించింది. ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి, హత్య చేసిన సంజయ్ రాయ్ కి మరణశిక్ష విధిస్తారని ఆశించిన ఆయా వర్గాలకు నిన్నటి కోర్టు తీర్పు నిరాశ కలిగించింది. పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం కూడా ఈ తీర్పు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీల్దా కోర్టు తీర్పుపై హైకోర్టులో సవాల్ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ పిటిషన్ వేయనున్నారు. ఆర్జీ కర్ కేసులో దోషికి మరణశిక్ష విధించాలని ప్రభుత్వం వాదించనుంది. కాగా, నిన్న సీల్దా కోర్టు తీర్పుపై సీఎం మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దోషికి జీవితఖైదు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన మమతా... ఈ కేసును పోలీసులు విచారించి ఉంటే నిందితుడికి మరణశిక్ష పడేదని, సీబీఐ సరిగా వాదించలేదని విమర్శించారు.

# మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది... భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనిపిస్తోంది




(జీఎల్ సీ) ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు. "గుణాత్మక విద్య దిశగా విద్యా వ్యవస్థలో మార్పులు, భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం వంటి అంశాల్లో సేవలు అందించేందుకు జీఎల్ సీ ఎంతో పేరున్న అంతర్జాతీయ, భారత సంస్థలతో కలిసి పనిచేస్తుంది. శిక్షణ, సలహాలు తదితర సేవల ద్వారా పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంపొందించడంపై దృష్టిసారిస్తుంది. పెట్టుబడులను ఆకర్షించడం, ఉద్యోగాల కల్పన, ఏపీ ఆర్థికాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం, భారత్ విజన్-2047కు తోడ్పాటు అందించడం వంటి అంశాలే లక్ష్యంగా జీఎల్ సీ కార్యాచరణ ఉంటుంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో వివరించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు కోసం దావోస్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడారు. భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయన్న ఆయన... ప్రపంచ దేశాలకు మనవాళ్లు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఇంకా చంద్రబాబు మాట్లాడుతూ... "మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది. భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగింది. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టాను. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్వంగా ఉంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో రాజకీయ అనిశ్చితి ఉంది. కానీ, ఇండియాలో మాత్రం ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. ఇక రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. అన్ని రంగాలలో అభివృద్ధి చేశాం. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో రోజు వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీల అధిపతులతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇవాళ ఒక్కరోజే 15కు పైగా సమావేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి భేటీలలో పాల్గొంటారని తెలుస్తోంది. గ్రీన్ హైడ్రోజన్-గ్రీన్ మాన్యుఫాక్చరింగ్, నెక్ట్స్ పెట్రోకెమికల్ హబ్, ఎనర్జీ ట్రాన్సిషన్, బ్లూ ఎకానమీ సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలకు సీఎం హాజరుకానున్నారు. అలాగే సింగపూర్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ గాన్ కిమ్ యాంగ్, యూఏఈ ఆర్థిక మంత్రితోనూ భేటీ . వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకా, ఎల్జీ కెమ్ సీఈఓ షిన్ హక్ చియోల్, కార్ల్స్‌బెర్గ్ సీఈఓ జాకబ్ ఆరుప్ ఆండర్సన్, టాటా సన్స్ అండ్ టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, వాల్‌మార్ట్ ప్రెసిడెంట్, సీఈఓ కాత్ మెక్‌లే, సిస్కో సీఈఓ చుక్ రాబిన్స్, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ తదితరులతో పెట్టుబడులపై చంద్రబాబు చర్చించనున్నారు. అంతేగాక బ్లూమ్‌బెర్గ్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించనున్నారు.

## పెట్టుబడులను ఆకర్షించడమే
# లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఇక రెండవ రోజు జరిగే పలు కార్యక్రమాల్లో సమావేశాల్లో రేవంత్ రెడ్డి బృందం పాల్గొంటుంది. స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 55వ వార్షిక సదస్సు మూడు రోజుల పాటు జరుగుతోంది.ఈసారి సమావేశాల్లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్' అనే థీమ్ ను వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎంచుకుంది. శాస్త్ర సాంకేతిక అధునాతన పరిజ్ఞానానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యూహాల మార్పు,పెరుగుతున్న ఇంధన అవసరాలు సమకూర్చుకోవాలనే ఇతివృత్తంతోనే రౌండ్ టేబుల్ సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు,రాష్ట్రాల ప్రతినిధులతో పాటు ఆయా రంగాలు,పరిశ్రమలకు చెందిన నిపుణులు,పారిశ్రామికవేత్తలు దాదాపు మూడు వేల మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఇటీవల అమల్లోకి వచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ,పునరుత్పాదక ఇంధనం,పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో దావోస్‌లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర అధికారులు సమావేశమవనున్నారు.అమెజాన్,యుని లివర్,స్కై రూట్ ఏరో స్పేస్,సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరుపుతారు. అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సారథ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. ప్రధానంగా ఐటీ,డేటా సెంటర్లు,క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనుంది.ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకోనుంది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రానికి ఈసారి భారీ పెట్టుబడులు వస్తాయనే అంచనాలున్నాయి.

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు..
# గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




కోల్ రంగం GDPలో 2 శాతం సహకరిస్తుంది' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.8,500 కోట్లతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ గనుల అన్వేషణను ప్రోత్సహించడానికి ఇప్పటివరకు 329 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని పేర్కొన్న కిషన్ రెడ్డి, ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి , ఇలాంటి ట్రస్టులను ఏర్పాటు చేయడానికి నిధులను ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు. అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్రం మైనింగ్ నిఘా వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని అరికట్టేందుకు రాష్ట్రాల సహకారం తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. గనుల రవాణా బిడ్డింగ్ ద్వారా 2015లో రూ.55,636 కోట్లు రాగా, 2024లో రాయల్టీ రూపంలో రాష్ట్రాలకు రూ.2.69 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఖనిజాల అన్వేషణలో దేశం త్వరలో గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఖనిజాలను పొందడానికి దేశం ప్రపంచ బిడ్‌లలో పాల్గొంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## కరోనాతో అనాథలైన
# చిన్నారులకు అండగా మోదీ సర్కారు..!

మొదటి పేజి తరువాయి

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు మోదీ సర్కారు అండగా నిలిచింది. దాదాపు 4,500 మంది అనాథ చిన్నారుల సంక్షేమానికి పీఎం కేర్స్ ఫండ్ రూ.346 కోట్లు ఖర్చు చేసినట్లు 2022-23 సంవత్సరానికి సంబంధించిన తాజా ఆడిట్ నివేదిక వెల్లడించింది. 2020 మార్చి 11 నుంచి 2023 మే 5 వరకు కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులకు అండగా నిలిచేందుకు 2021 మే 29న ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. అనాథ చిన్నారుల సంక్షేమంతో పాటు సరైన భద్రత కల్పించే లక్ష్యంతో ఈ స్కీమ్‌ను ప్రారంభించారు. ఆరోగ్య బీమా కల్పించడంతో పాటు సరైన విద్యా వసతులతో అనాథ చిన్నారులు తమ జీవితంలో సొంత కాళ్లపై నిలబడేలా ఊతమివ్వడం ఈ పథకం లక్ష్యం. అనాథ చిన్నారులకు 23 ఏళ్ల వయస్సు వరకు అండగా ఉంటూ అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో ఈ పథకం పనిచేస్తోంది. తాజా గణాంకాల మేరకు ఈ పథకం కింద దేశ వ్యాప్తంగా దాదాపు 4,500 మంది అనాథ చిన్నారులు లబ్ధిపొందున్నారు. దేశ వ్యాప్తంగా 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాలకు చెందిన చిన్నారులు ఈ పథకం కింద లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన 855 మంది చిన్నారులు లబ్ధి పొందుతున్నారు. ఉత్తర ప్రదేశ్ నుంచి 467 మంది, మధ్యప్రదేశ్ నుంచి 433 మంది చిన్నారులు లబ్ధిదారులుగా ఉన్నారు. ఇక దక్షిణ భారత్ నుంచి అత్యధికంగా తమిళనాడు నుంచి 426 మంది చిన్నారులు లబ్ధి పొందుతుండగా..ఆంధ్ర ప్రదేశ్ నుంచి 351 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఈ పథకం కింద ఒక్కో అనాథ చిన్నారికి తిండి, బస వసతులు, పునరావాసం కోసం రూ.10 లక్షల విలువైన ఆర్థిక సాయం కల్పిస్తున్నారు. చిన్నారులకు స్కూల్స్‌లో అడ్మిషన్, ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, ఒకటో తరగతి నుంచి 12 వరకు చదివే విద్యార్థులకు రూ.20,000 వరకు వార్షిక స్కాలర్‌షిప్ తదితర వసతులు కూడా కల్పిస్తున్నారు. కరోనా మహమ్మారి ఓ పీడకలగా మాగిలిపోయింది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా కరోనా దెబ్బకు భారీ సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. తల్లిదండ్రులను కోల్పోయిన పలువరు చిన్నారులు అనాథలుగా మారారు. వారికి అండగా నిలిచేందుకు ప్రధాని మోదీ ప్రారంభించిన పీఎం కేర్స్ పథకం ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది.

## తెలంగాణ గవర్నర్ ప్రతిభా అవార్డులు
# 2024 ప్రకటించిన రాజ్ భవన్.. పూర్తి జాబితా ఇదే




హైదరాబాద్, : వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు అందించే గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం తాజాగా ప్రకటించింది. ఈ అవార్డులకు మొత్తం 8 మంది ఎంపికైనట్లు వెల్లడించింది. ఈ మేరకు జాబితాను వెల్లడించింది. కాగా వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం యేటా ప్రదానం చేస్తుంది. జనవరి 26న గణతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. మొత్తం నాలుగు రంగాలకు చెందిన వారికి ఈ పురస్కారాలు అందించనున్నట్లు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు.దపర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను అందిస్తారు. గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రాష్ట్ర గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రాతెలిపారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డుల వెంకటేశం ను ప్రధానం చేస్తారని అన్నారు. ఈ అవార్డు కింద రూ.2 లక్షల నగదుతోపాటు, జ్ఞాపిక ఇస్తారు.

అవార్డుకు ఎంపికైన వ్యక్తులు, సంస్థలు ఇవే

దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం పాండురంగారావు %-% పిబి కృష్ణభారతికి సంయుక్తంగా అవార్డు ప్రధానం చేస్తారు. ఇక సంస్థల విషయానికొస్తే.. ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్.. నాలుగు సంస్థలు అవార్డుకు ఎంపికయ్యాయి.

# ఆ కుటుంబాల మనోవేదనలే.. మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు. రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు.

"ఒకే రోజు నలుగురిని పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది!

రైతు రాజ్యం కాదిది..రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిది!

ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదిది..

తోడేళ్ళలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమిది!

కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్

ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు

రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు

రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు

ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి

వారి కన్నీళ్లే కపట సర్కార్ ను కూల్చి వేస్తాయి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ కమిటీ..

రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలం బిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నా భిన్నమైందని విమర్శించారు.

బాధ్యతాయుత ప్రతిపక్షంగా రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

కమిటీలో సభ్యులెవరంటే..?

రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సారథ్యంలోని కమిటీలో సభ్యులుగా మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంపీ కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నారు.

## పాత నాణేల పేరిట సైబర్ మోసం

## పాత నాణేలు ఇస్తే కోటి ఇస్తాం సైబర్ నేరగాళ్లు

### 1.8 లక్షల రూపాయలు పోగొట్టుకున్న బీర్కూర్ కు చెందిన నర్ర గంగారం

బీర్కూర్, మండల్ రిపోర్టర్ – పవన్ కుమార్, (శుభోదయం న్యూస్): సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి 1.8 లక్షల రూపాయలు పోగొట్టుకున్న బీర్కూర్ కి చెందిన నర్ర గంగారం అనే వ్యక్తి.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీర్కూర్ కు చెందిన నర్ర గంగారం ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ ఉంటాడు బతుకు తెరువు కోసం కొన్ని సంవత్సరాల క్రితం హైదారాబాద్ నగరానికి కుటుంబం తో కలిసి వెల్యాడు.సంక్రాంతి పండగ కావడం తో ఈ నెల 13 న పండగ నిమిత్తం బీర్కూర్ కి వచ్చాడు.ఇది ఇలా ఉండగా ఇంస్టాగ్రామ్ నే ఒక ఆన్లైన్ యాప్ లో పాత నాణెలకు కోటిరూపాయల నజరానా అనే ఒక ప్రకటనలో చూసాడు. తరువాత హా యాప్ ద్వారా వాళ్ళకి ఫోన్ చేసాడు. వాళ్లకు వివరాలు అడగగా పాత నాణేలు 1, 5, 10, 20, 50, మరియు ఒకే సీరియల్ ప్రత్యేక నెంబర్ కలిసేలా 100, 200, 500, నోట్లు ఉంటే మీకు కోటి రూపాయలు నజరానా ఇస్తాం అని సైబర్ నేరగాళ్లు చేపడ్డం తో నిజంగానే కోటి వస్తాయి అని నమ్మిన ఈయన సరే అని ఈయన దగ్గర లేకున్నా ఇతరుల దగ్గర పోగు చేసి ఉన్నాయి అని నేరగాళ్లకు తెలియచేసి నాణేల ఫోటోలు పంప్యాడు. ఇదే అదునుగా భావించిన నేరగాళ్లు మీరు కోటి రూపాయల నజరానా కి ఎంపికయ్యారు కానీ దానిలో ఒక లక్ష రూపాయలు మేము తీసుకొని మిగితా 99 లక్షల రూపాయలు మీకు అందజేస్తాం అని చెప్పిఈ డబ్బును ఆన్లైన్ ద్వారా పంపడం కుదరదు మాకు ఇన్కమ్ టాక్స్ ప్రాబ్లం అవుతుంది కవును నీకు నేరుగా వచ్చి డబ్బును అందజేస్తాం అని ఈ నెల 14 న ఫోన్ ద్వారా చెప్యారు.దీనికి సదరు వ్యక్తి అంగీకరించాడు వాళ్ళు లండన్ నుండి వస్తున్నాం మాకు విమాన ప్రయాణ ఖర్చులు నిమిత్తం 30 వేల రూపాయలు పంపు అని సదరు వ్యక్తికి సూచించగా వెంటనే 30 వేల రూపాయలు నేరగాళ్లకు ఆన్లైన్ పెమెంట్ చేసాడు తరువాత బోజన కర్చులని 20 వెలు మరియు విమానాశ్రయం లో సెక్యూరిటీ ఖర్చులు అని ఇలా మొత్తం 1.80 వేల రూపాయలు ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లకు ముట్టచెప్యాడు చివరగా అక్కడినుండి ఎలాంటి స్పందన లేకపోవడం తో తాను మోసపోయినట్టు అంగీకరించి బాధితుడు సోమవారం బీర్కూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాడు.

## మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో మిర్జాగూడ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



శంకర్పల్లి మండలం, (శుభోదయం న్యూస్) : : మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇందిరారెడ్డి నగర్ కాలనీ ఫేజ్-2 లో జరిగిన హత్య కేసులో నిందితుడు జల్పెట్ మాణిక్యానికి జీవిత ఖైదు మరియు రూ. 500 జరిమానా విధించారు. ఈ తీర్పు రంగారెడ్డి జిల్లా %ాణజీ% కోర్టు న్యాయమూర్తి ఎస్. శశిధర్ రెడ్డి ఇచ్చారు.2024 మే 5-6 నాడి అర్ధరాత్రి 12:30 గంటలకు జల్పెట్ మాణిక్యం (48) తన భార్య జల్పెట్ యాదమ్మ (45) పై అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు అనుమానించి ఆమెను నిద్రిస్తున్న సమయంలో రాయితో తలపై కొట్టి హత్య చేశాడు.ఈ ఘటన తర్వాత మోకిలా పోలీస్ స్టేషన్లో హత్య కేసు నమోదు కాగా, ఇన్స్పెక్టర్ బి. వీరబాబు నిందితుని 06.05.2024 నాడు అరెస్టు చేశారు.ఈ కేసులో ప్రభుత్వ అభియోజకులు శోభారాణి, వి. వెంకటేశ్వర్లు, మరియు కె. సర్దార్ నాయిక్ కీలక పాత్ర పోషించారు.

## కిష్టారెడ్డిపేట్ మైత్రి కాలనీ సొసైటీ నాయకులు అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముద్రాజ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.




అమీన్పూర్ (శుభోదయం న్యూస్) : అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ గ్రామ పరిధి మైత్రి కాలనీ సొసైటీ నాయకులు అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ను కలిసి రెండవసారి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మైత్రి కాలనీ నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా



నాయకులు మరొక్కసారి నాకు అవకాశం ఇచ్చి అమీన్పూర్ మండల ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డికి మరియు జిల్లా నాయకులకు అమీన్పూర్ మండల నాయకులకు బూత్ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి కాలనీలకు మా సహాయ సహకారాలు ఉంటాయని ఎల్లవేళలా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అంతేకాకుండా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మనందరికీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తాడని తెలియజేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మన ప్రాంతానికి చెందిన చలమై అంజి రెడ్డి గారిని గెలిపించుకొని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు మనమందరం కలిసి ఈ ప్రాంత అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మైత్రి కాలనీ బిజెపి బూత్ అధ్యక్షులు సంపత్, మైత్రి కాలనీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వినయ్, అర్జున్, రాజేష్,కిషోర్, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ సిలిండర్, వంట సామాగ్రి అందజేత

### సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గ్యాస్ సిలిండర్, పొయ్యి, వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ అభివృద్ధి, ప్రజా సేవలో భాగంగా తనవంతు సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ శిశు ఆరోగ్య విద్యాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి అన్నారు. వాటి పనితీరును మెరుగుపరచడం మన అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, ఉదయ్ కుమార్, కరుణాకర్ గౌడ్, బక్క సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్, రాజు గౌడ్, శ్రీనాథ్ యాదవ్, ఉపాధ్యాయులు అంగన్వాడీ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### -మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగు సిపిఎం 4 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరిబాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యలు పిలుపునిచ్చారు,మంగళవారం సిపిఎం వలిగొండ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రజా పోరాటాలను నిర్వహిస్తున్న సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల మొదటి రోజు 25 వ తేదీన జరిగే బహిరంగ సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవి రాఘవులు హాజరవుతారని మహాసభల జయప్రదం కోసం ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా గ్రామ సభల్లో సంక్షేమ పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారుల లిస్టును ప్రకటించాలని, ప్రభుత్వం తూతూ మంత్రంగా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను గ్రామ సభల్లో చదివి వదిలేయకుండా దరఖాస్తు చేసుకున్న వారిలో నిజమైన పేదలను అర్హులుగా ఎంపిక చేయాలన్నారు రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయల పథకానికి చిన్న,సన్నకారు రైతులుగా ఉండి వ్యవసాయ కూలీలుగా ఉన్న వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం చెప్పినట్లుగా సెంటు భూమిలేని పేదలు గ్రామాల్లో ఎంతమంది ఉంటారని ప్రశ్నించారు, భూమి పేరుతో పథకానికి నీరు కార్చొద్దని గుర్తు చేశారు.అర్హులైన రేషన్ కార్డు లేని పేదలందరికీ రేషన్ కార్డులు ఇల్లు లేని వారందరికీ ఇండ్లను వెంటనే ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కలుకూరి ముత్యాలు,దుబ్బ లింగం,బూడిద మణెమ్మ,సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిజెపి జిల్లా నాయకులు




(శుభోదయం న్యూస్) : మోత్కూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ గారి, తండ్రిగారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు, ఈ విషయం తెలుసుకున్న బీజేపీ తుంగతుర్తి అసెంబ్లీ కన్వీనర్ కాప రవి గారు, వారి కుటుంబ సభ్యులను ఓదార్చే మృతుని చిత్రపటానికి పూలు వేసి , శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ? 5,000 హార్దిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో.సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా, తిరుమలగిరి మండల అధ్యక్షులు బంగారి రాజుగారు, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, దీటి సందీప్, బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు చాలా మంజుల,రూరల్ అధ్యక్షులు, గదే మధుసూదన్ యాదవ్, తాడూరి సంతోష్,గణేష్, రమేష్,తదితరులు పాల్గొని నివాళు లర్పించారు

## ఉన్నోళ్లకే అన్నీ పథకాలని పేదోళ్ల లొల్లి పాలడుగు లో రాసాభాసగ సభ



మోత్కూర్ మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో మంగళవారం నిర్వహించిన. ప్రజా పాలన గ్రామసభ రసాభాసగా మారింది. ఆత్మీయ భరోసా మరియు కొత్త రేషన్ కార్డులు.ఇందిరమ్మ ఇల్లు పథకాలు భూమి ఉన్న, ఇల్లు ఉన్న ధనవంతుల పేర్లు లిస్టులో పేరు వచ్చిందని, ఏమీ లేని పేదవారికి అసలే రాలేదని ఉన్న వారిని ఎంపిక చేశారు అని గ్రామస్థులు అధికారులతో వాగ్వావాదానికి దిగారు. దీంతో చేసేదేమీ లేక అధికారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ సమాధానం దాటవేశారు. దీంతో ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా మారింది.

## బీర్కూర్ మండలంలో గ్రామసభలు



బీర్కూర్, మండల రిపోర్టర్-పవన్ కుమార్,(శుభోదయం న్యూస్): ఈ రోజు బీర్కూర్ మండలంలోని అన్నారం, కిష్టాపూర్ మరియు భరంగేడిగి గ్రామ పంచాయతీ లలో 1) కొత్త రేషన్ కార్డులు 2) ఇందిరమ్మ ఇండ్లు 3) రైతు భరోసా 4) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. నేటి నుండి ఈ నెల 24 దాకా ఊరూరా గ్రామ సభలు ఉంటాయి అని ఇప్పుడు వచ్చిన లిస్టుల్లో అర్హులైన వాళ్ళ పేర్లు రాకపోతే మళ్ళీ 4 పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు తిలకేశ్వరి రఘు మరియు ఎంపీడీఓ మండల ప్రత్యేక అధికారులు తెలియచేశారు.

## శివాజీ నగర్ అంబేద్కర్ భవనాన్ని తక్షణమే పూర్తి చేయండి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని 31 డివిజన్ శివాజీ నగర్ లో నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పూర్తి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 31 డివిజన్ శాఖ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కి శాఖ జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ కి 31 వ డివిజన్ కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి వినతి పత్రం అందజేశారు.మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం శివాజీ నగర్ శాఖ అధ్యక్షులు పెద్దెల్లి రామస్వామి ప్రధాన కార్యదర్శి పెరుక రవి మహంకాళిహనుమంతు కలువల అరుణ్ కుమార్ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం,ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసే విధంగా కృషి చేయండి

### పెద్దపల్లి ఎంపి వంశీ గారికి పలు సమస్యలు పరిష్కరించాలని కోరిన మద్దెల దినేష్



రామగుండంమండలంరిపోర్టర్-తిరుపతి(శుభోదయంన్యూస్)పెద్దపల్లి ఎంపి యువ నేత గడ్డం వంశీ,మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహురు స్టేడియంకు మార్నింగ్ వాక్ విచ్చేసిన సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఎంపి వంశీ గారిని కలిసి పలు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారని వారు తెలిపారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు గోదావరిఖని ప్రాంతంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ( ఆర్ పి ఓ ) ఏర్పాటు చేయాలన్నారు.ఎంతోమంది ఉన్నత విద్యానభ్యసించనీకి మరియు ఉద్యోగ-ఉపాధి అవకాశాలకు అలాగే వ్యాపార రీత్య ఇతర దేశాలతో పాటు, గల్ఫ్ దేశాలకు వెళ్తుంటారని, అయితే పాస్ పోర్ట్ కొరకు హైద్రాబాద్, కరింనగర్, నిజమాబాద్



లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళవల్సి వస్తుందన్నారు.అలాగే విద్యార్థిని, విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దే దేవాలయం జవహర్ నవోదయ విద్యాలయం (జె ఎన్ వి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని మా వంతుగా అనేక ఏళ్ల నుండి పోరాడుతున్నామని వారి దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా అసంఘటిత కార్మికుల సౌకర్యార్థం కొరకు ఖనిలో ఈఎస్ఐ హాస్పిటల్ కు నిధులు మంజూరైన గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణం పనులు చేయక పోవడంతో జాప్యం జరుగుతుందని, కావున మీరైనా ఈఎస్ఐ అస్పత్రి నిర్మాణం పనులు వెంటనే మొదలయ్యే విధంగా సంబందించిన రీజినల్ ఈఎస్ఐ అధికారులతో మాట్లాడి అస్పత్రి పనులు జరిగే విదంగా చర్యలు తీసుకువాలని కిరమన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం ( ఆర్ ఎఫ్ సి ఎల్ ) లో 80%,స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరామని తెలిపారు.అహర్నిశలు కష్టపడి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశానికి వెలుగులనిచ్చే సింగరేణి కార్మికుల పనిచేస్తుంటే వారి నుండి ఐటి మినహాయించాలని మరియు రిటైర్డ్ సింగరేణి కార్మికుల పేన్షన్ పెంపుదల కోసం పార్లమెంట్ లో ప్రశ్నించి పోరాడాలని పెద్దపల్లి ఎంపి వంశీ గారికి మార్నింగ్ వాక్ లో కలిసి పై విషయాలతో పాటు ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పట్ల వారికి వివరించడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించరని మద్దెల దినేష్ పేర్కొన్నారు.

## వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా ఆర్థికసాయం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) మంగళవారం రోజున స్థానిక 28 డివిజన్ వినోబానగర్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహం సందర్భంగా స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తన వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా యువతి వివాహానికి 20000/-రూపాయల ఆర్థికసాయం అందించారు.ఇట్టి 20000 వేల రూపాయలను కార్పొరేషన్ కో అప్షన్ మెంబర్ తస్నిమ్ బాను జాహిద్ పాషా మరియు ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్యక్షులు షేక్ హాజీ అలీ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్ చేతుల మీదుగా అందించారు.. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ తస్నిమ్ బాను మాట్లాడుతూ యువతి కి తండ్రీ చనిపోయారు తల్లి పక్షవాతం తో బాధపడుతున్నారు ముగ్గురు ఆడపిల్లలలో ఒకరైన నస్రిన్ వివాహానికి సహాయం చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి కి నియోజకవర్గ ముస్లిం కుటుంబాల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోయిల రవి, పొలాడి శ్రీనివాసరావు, హస్సన్,మునవర్,వంశీ క్రిష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ షఫీ ఖాన్,మొయిన్ ఫారూఖ్,రాజ్ మోహమ్మద్ తదితరులు అత్యధిక సంఖ్యలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత కార్డులు కోసం నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్, నగరపాలక కమిషనర్ జె.అరుణశ్రీ రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్



రామగుండంమండలంరిపోర్టర్-తిరుపతి(శుభోదయంన్యూస్)అర్హులందరికీఇందిరమ్మఇళ్ళు,ఆహారభద్రతకార్డులుఅందజేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న వార్డు సభలనుప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు.మంగళవారం రామగుండం నగర పాలక సంస్థఆద్వర్యంలో 1, 2, 6,7, 11, 12, 16, 17, 21, 22, 26, 27, 31. 32, 36,37, 41, 42, 46, 47 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించగా31వడివిజన్27వ డివిజన్ లోనిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇళ్ల కొరకుసుమారు35,000,దరఖాస్తులు రాగా క్షేత్ర పరిశీలన చేసి 28, 539 మంది పక్కా ఇల్లు లేని వారీగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందులో 1790 మంది స్వంత స్థలం కలిగి ఉండగా 26, 749 మంది కి స్వంత స్థలం లేదని గుర్తించడం జరిగిందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో అర్హుల%శీ%దరికీ ప్రభుత్వం ద్వారా లబ్ధిచేకూర్చడం జరుగుతుందని అన్నారు.31 వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 3179 ధరఖాస్తులు రాగా 2701 కుటుంబాలు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కి అర్హులయ్యారని అన్నారు.





మరో 9704 మంది రేషన్ కార్డుల్లో తమ కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం తదితర సవరణల కొరకు ధరఖాస్తు చేసుకోగా వాటిని కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబితాలో పేర్లు లేని వారు తెల్ల కాగిత%శీ%పై తమ పేరు,కుటుంబ సభ్యుల పేర్లు, ఆదార్ సంఖ్యలు,చిరునామా, ఫోన్ నెంబర్ , కులం తదితర వివరాలు రాసి ధరఖాస్తు సమర్పిస్తే కూడా నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రాధాన్యతా ప్రకారం అర్హత పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ )దాసరి వేణు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. జాబితాలో పేరు రాక వార్డు సభల్లో ధరఖాస్తు ఇవ్వలేకపోయిన వారు తరువాత ప్రజా పాలన కేంద్రాల్లో కూడా ఇవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి , కల్వల శిరీష సంజీవ్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి,ముస్తాఫా, రామగుండం మండలతహసిల్దార్ కుమార స్వామి , వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి, నగర పాలక సంస్థ ఇ ఇరామన్,జమీల్ పాషా , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.కాగా బుధవారం 3, 4, 8. 9. 13, 14, 18, 19, 23, 24, 28, 29, 33, 34, 38,39, 43, 44, 48, 49 డివిజన్ లలో వార్డు సభలు జరగనున్నాయి.

## 42వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల ఎంపిక కార్యక్రమం వార్డు సభ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ సురేష్,(శుభోదయం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం మరియు అర్హులై ఉండి కూడా లబ్ధి పొందని వారికి మరొక అవకాశం ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు మరియు తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తు చేసుకునే



అవకాశం ప్రజలకు కల్పించడం జరిగింది ఈ సందర్భంగా మన 42 వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఈరోజు 42 డివిజన్ రాజస్థాన్ భవన్ లో వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు 42వ డివిజన్ లో 491 ఇందిరమ్మ ఇల్లు లభిదారులు అదేవిధంగా నూతన రేషన్ కార్డులు 32 నూతన రేషన్ కార్డులు 180 లభేదారులు ఈ వార్డు సభ యందు గుర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చంటి మొగిలి, వార్డు ఆఫీసర్ అరుణ్ కుమార్, ఆర్ పి లో పద్మ, శ్రీకళ, అధ్యక్షురాలు చిప్ప రాజేశ్వరి, వాసవి, మానస, దశరథం, మీనాక్షి, స్రవంతి, రామచందర్, మరియు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈనెల 24.న మంచిర్యాల జిల్లా లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర ఐక్యత సభను జయప్రదంచేయండి

### , పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు డి. బుచ్చమ్మ పిలుపు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం వద్ద ప్రగతిశీల మహిళ సంఘం ( పి ఓ డబ్ల్యు) ఐక్యత సభను విజయవంతంచెయాలని గోడవ పత్రికలను అవిస్కరించారు, ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు డీ బుచ్చమ్మ మాట్లాడుతూ.. ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) అర్థ శతాబ్ద ఉత్సవాల సందర్భంగానే బావ సారూప్యత కలిగిన మహిళ సంస్థలన్నీ ఒకతాటి మీదికి రావాలని అభిప్రాయం బలంగా వ్యక్తం అయిందని ఆ స్ఫూర్తితోనే ఈ నెల 24. న మంచిర్యాల పట్టణంలో రెండు రాష్ట్ర కమిటి లు గా ఉన్న ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఒకటి గా ఐక్యత కాబొతున్నాయి, ఈ సందర్భంగా మంచిర్యాల లొ మహిళ ప్రదర్శన మరియు ఐక్యత సభ ఉంటుంది, కావున మహిళలు పెద్ద ఏత్తు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) జిల్లా కోశాధికారి ఈ మంగ,నాయకురాలు బండ పద్మ, కుందారపు శారద, పీ సమ్మక్క, రాధక్క, తదితరులు పాల్గొన్నారు.

## 26వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల ఎంపిక కార్యక్రమం వార్డు సభ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, శుభోదయం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక మంగళవారం రోజున కార్యక్రమం మరియు అర్హులై ఉండి కూడా లబ్ధి పొందని వారికి మరొక అవకాశం ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు మరియు తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాపాలనలో భాగంగా ఎనిమిది గంటల నుండి రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ ప్రజల నుండి కొత్త రేషన్ కార్డు కొరకు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో అర్జీలు తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ 26వ డివిజన్ ఇన్చార్జ్ గుంపుల తిరుపతి, మరియు మాజీ కార్పొరేటర్ దాసరిఉమాదేవి సాంబమూర్తి, బిఆర్ఎస్ 26వ డివిజన్ కోఆర్డినేటర్ ఎరుకల నాగరాజు, యూత్ అధ్యక్షులు కొదురుపాక సందీప్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశ్వపతి శివప్రసాద్, కిషోర్, రమేష్,నాయకురాలు గీత, మరియు మున్సిపల్ ఆర్ పి రేఖరాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్

కుత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్ : ఈరోజు నిజంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో న్యూ శ్రీనివాస నగర్ కాలనీ వాసులు రఘునాథ్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో డిప్యూటీ మేయర్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్, హరి నారాయణ, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 28న కబడ్డీ సెలక్షన్స్



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):ఈనెల 28న పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడాకారుల సెలక్షన్స్ జరుగుతాయని కబడ్డీ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు డి.మధుసూదన్ తెలిపారు.మంగళవారం పాపన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.సీనియర్ (బాలురు)జూనియర్ (బాలురు,బాలికలు) విభాగాలలో ఎంపికలజరుగుతాయని,దేహ బరువు సీనియర్ విభాగంలో 85 కిలోలు,జూనియర్ విభాగంలో 55 కిలోలు మించరాదన్నారు.పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు,బోనఫైడ్ సర్టిఫికెట్ తో రావాలన్నారు.ఎంపికైన క్రీడాకారులు ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అనంతరం హర్యానాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. పూర్తి వివరాలకై 9010735121 లేదా 9000222180 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ అడ్వైజర్ సార గోపాల్,ఉపాధ్యక్షులు బి. కుమార్,సిహెచ్ రాజా గౌడ్,డి. రవి,ఎం.రవి,జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్,శశికుమార్,సాయిలు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శంగా బొల్లారం మున్సిపాలిటీ

### ప్రతి గల్లీకి సిసి రోడ్డు యుజిడీలు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ చరిత్రలోనే ఒకేరోజు 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయడమే తనకు తెలుసునని అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్ళం అవుతామని వ్యాఖ్యానించారు.మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 46 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేశారు. పలు కాలనీలలో పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. అనంతరం 26 కోట్ల 50 లక్షల రూపాయలతో జలమండలి ద్వారా నిర్మించిన రిజర్వాయర్ల నుండి ఇంటింటికి మంచినీటి సరఫరా వ్యవస్థను ప్రారంభించడంతోపాటు పంప్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన



సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లారం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం పాలకమండలితో కలిసి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం జరిగిందని తెలిపారు. 26 కోట్ల 50 లక్షల రూపాయలతో భారీ రిజర్వాయర్లు, పంప్ హౌస్ నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కువ శాతం నిరుపేద మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారని వారి ఆర్థిక అభివృద్ధికి సైతం సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు నిర్మించామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిధులు కేటాయించామని తెలిపారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రజలు క్షమించరని తెలిపారు. భవిష్యత్తులోనూ బొల్లారం అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జిఎం సుబ్బారాయుడు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) : పాపన్నపేట మండలం లోని ముద్దాపూర్ ప్రజాపాలన గ్రామసభలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పాల్గొన్నారు.ఈసందర్బంగా అయన మాట్లాడారు.ప్రజల దరఖాస్తులను తీసుకొని,వినతులను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.ఇందులో భాగంగా ఎంపీడీఓ విష్ణువర్ధన్,ఎమ్మార్వో సతీష్ కుమార్,ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్,వ్యవసాయ శాఖ అధికారులు జనార్ధన్,రజిత ఆసిఫ్,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి



**రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో పశు గణాభివృద్ధి చేయడంలో భాగంగా గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెంటచింతల పశు వైద్య కేంద్రం వైద్యులు బషీర్ అన్నారు. మండలంలోని రెంటాల గ్రామంలో పశువైద్యాధికారి బషీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ పేరం సర్వారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 65 మంది పసుపు పోషకులు చెందిన 14 ఆవులు, 48 గేదెలకు గర్భకోశ వైద్య పరీక్షలు, అనారోగ్యం పాలైన 62 పశువులకు చికిత్స చేయడంతో పాటు 600 జీవాలకు నట్టల మందులు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నాగమణి, రమేష్ నాయక్ టీడీపీ నేతలు చేరెడ్డి కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సిద్ధవటం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

## : పనితీరుపై ఫిర్యాదులు వస్తే చర్యలు : డ్వామా పీడీ



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో విధులు నిర్వహించాలని, పనితీరుపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని పలనాడు జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక దశబందు కాలువ మరమత్తు పనులను పరిశీలించిన మంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంసీసీ సిబ్బందితో సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా మండలంలో మినీ గోకులాలు, కూలి పని దినాలు తదితర అంశాలపై ఆయన చర్చించారు. నేటి వరకు పని ప్రారంభించని గోలి , మిట్టగుడిపాడు, పాల్వాయి, పాల్వాయి గేట్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయమని ఆయన ఎంపీడీవో సరోజినీ దేవిని ఆదేశించారు. పని ప్రదేశాల్లో కూలీల సంఖ్యను పెంచి, పని కోరిన వారందరికీ ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి అక్రమాలు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని, క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్లాంటేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్క క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వ్యక్తిగత తోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కూలీలకు గరిష్ట కూలి వచ్చేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీడీ కె మల్లికార్జున, ఏపీవో జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 50 సార్లు రక్త దానం చేసి ఆదర్శవంతంగా నిలిచినజె వి వి నాయకులు గయాజ్ భాషా




కనిగిరి రిపోర్టర్, జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): 63 సం వయసులో కూడా రక్త దానం చేస్తూ ఇతరులకు ఆదర్శ వంతంగా నిలుస్తున్న జనవిజ్ఞాన జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష గారి సేవలు అభినందనీయం అని ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు.ఈరోజు ఉదయం కనిగిరి కే టి సి స్టడీ సర్కిల్ నందు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన షేక్ గయాజ్ భాష గారి అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జనన విజ్ఞాన వేదిక నాయకులు వి. మాలకొండారెడ్డీ మాట్లాడుతూ మొదటినుండి యస్



యఫ్ ఐ కార్యకర్తగా ఎదిగి స్వచ్ఛంద కార్యకర్త గా అక్షర ప్రకాశం లో ప్రధాన కళాకారుడిగా పనిచేస్తూ ప్రజలను చైతన్యం చెయ్యడం,టీటీసీ , బి ఎడ్ విద్యార్థులకు జె వి వి తరపున ప్రభుత్వం పరంగా శిక్షణ తరగతుల్లో పాల్గొనడం,దానితో పాటు రక్తదాన శిబిరాలలో పాల్గొని 50 సార్లు రక్తము దానం చెయ్యడమే కాక అనేక కళాశాలల్లో విద్యార్థులకు రక్త దానం గొప్పతనాన్ని వివరించి చెప్పడంలో ప్రముఖ పాత్ర పోషించడం అభినందనీయం అన్నారు. యు టీ యఫ్ సీనియర్ నాయకుడు మీగడ వేంకటేశ్వరా రెడ్డి మాట్లాడుతూ 50 సార్లు రక్తదానం చేయడం అంటే 50 మంది ప్రాణాలను కాపాడినట్లు అన్నారు. జనవిజ్ఞానవేదిక ద్వారా నిరంతరం విద్యార్థులను చైతన్యం చేస్తూ రక్త దానం గురించి ప్రచారం చెయ్యడం,బి పాజిటివ్ గ్రూప్ రక్తం కలిగివుంది అవసరాల్లో సదరు వ్యక్తులను కాపాడడం ధ్యేయంగా పెట్టుకుని అందుకు కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ నాయకులు పసుపులేటి అరుణోదర్ , మదర్ స్వచ్ఛంద సంస్థ నాయకులు రసూల్,గుడ్ హెల్ప్ మురళీధర్ రెడ్డి, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నాయకులు నాయబ్ రసూల్,జన విజ్ఞాన వేదిక నాయకులు జి శ్రీనివాస రెడ్డి, కేటిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పాపారాయుడు, సివి రామన్ అకాడమీ డైరెక్టర్ ఫణీంద్ర వికలాంగుల హక్కుల సంఘం నాయకులు ధూళిపాళ్ల మల్లిఖార్జున, స్నేహస్తం సుధీర్ పాల్గొన్నారు.

## కటకనిపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం



దోర్నాల, మండలం రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం కటకనిపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పశు వైద్యాధికారి డాక్టర్ %జీ%.అరుణ్ కుమార్ మాట్లాడుతూ లేగా దూడలకు ,పశువులకు ,గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు , పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసినట్లు తెలిపారు. 34 గేదెలు, 24 ఎద్దులు, 20 గేదె దూడలు,1000 గొర్రెలు,800 మేకలకు చికిత్సలు చేశామని. పశు పోషణ మరియు పశువుల యాజమాన్యం గురించి రైతు సోదరులకు వివరించటం జరిగింది.ఈ కార్యక్రమములో పారా వెట్ %ణ%.రెడ్డి బాబు నాయక్, పశు వైద్య సిబ్బంది, రమణ రెడ్డి,సాయి కుమార్,. యాసిన్, %వీ%. నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## విశ్వకర్మ ముద్దుబిడ్డ కీర్తిశేషులు బ్రహ్మశ్రీ రాహు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి గారి 133వ జయంతి



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం మండల విశ్వబ్రాహ్మణ సంఘ సంఘం కార్యాలయంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ముత్తలూరి మల్లికార్జున చారి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు విశ్వబ్రాహ్మణులను బీసీ కులం గా గుర్తించినందుకు పాటుబడిన మహానీయుడు శ్రీ గానాల రామ్మూర్తి అని అన్నారు ఆయన ఆదర్శంగా తీసుకొని సంఘ పూర్వ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ జమ్మోజు వెంకటేశ్వర చారి బొద్దోజు బాలయోగి రంగోజు మల్లికార్జున చారి లింగాల సత్యనారాయణ చారి జమ్మోజు బసవచారి గుంటూరు వెంకటాచారి లింగాల సుబ్రహ్మణ్యం ఆర్ మంత్రి బి విగ్నేష్ తదితర మండల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆటో, ద్విచక్ర వాహనదారులకు హెచ్చరికలు అధికమిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ మాధవరావు



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణం లోని వివిధ ఆటో స్టాండ్లలోని ఆటో డ్రైవర్లకు ప్రకాశం జిల్లా ఎస్పీ , మరియు కనిగిరి డీఎస్పీ ఉత్తర్వులు మేరకు కనిగిరి సీఐ ఎస్.కె ఖాజావలి, హెచ్ఎంపాడు ఎస్ఐ కే.మాధవరావు పలు హెచ్చరికలు, సూచనలు చేశారు. ఇందులో భాగంగా పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకొని గ్రామాల నుండి కనిగిరి టౌన్ కు, అలాగే కనిగిరి టౌన్ నుండి గ్రామాల వైపుకు ప్రయాణించినట్లయితే ఆటో డ్రైవర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని , ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలిపారు.

## రబీకి ఈ-పంట నమోదు చేసుకోవాలి!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొణిజేడు కారుమంచి గ్రామాల్లో రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి జీ స్వర్ణలత మాట్లాడుతూ 2024-25 రబీకి గాను ప్రతి ఒక్క రైతు ఈ-పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అందుకుగాను తమ గ్రామ వ్యవసాయ సహాయకులు ఎప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. ఇదిలా ఉండగా శనగ పంట సాగు ఆలస్యం అవుతున్న కారణంగా, తెగుళ్లు వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉందన్న కారణంగా, అందుకుగాను ప్రత్యమ్నాయ పంటగా నువ్వు సాగు చేసుకోవాలని రైతులకు ఆమె సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు కే సౌమ్య ఉద్యాన నాయకులు ఎన్ సాయి లక్ష్మి విస్తరణ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు ఇరు గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చాటిన లోటస్ హై స్కూల్ విద్యార్థులు




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):జాతీయ ఓటర్ల దినోత్సవ పోటీల్లో భాగంగా నిన్న కొండేపి నియోజకవర్గస్థాయిలో కొండేపి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలలో లోటస్ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.మొదటి స్థానాన్ని సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినటువంటి లోటస్ హైస్కూల్ లో 10 వ తరగతి చదువుచున్న షేక్.అమల్ సిద్దిక్, షేక్ .ఇమ్రాన్ మరియు మసనం శివకృష్ణ లకు లోటస్ హై స్కూల్ యాజమాన్యం, కరస్పాండెంట్ నక్కా శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు చేతుల మీదగా బి2 న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ



వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): బి 2 న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం డక్కిలి పోలిస్టేషన్లో జరిగినది అనంతరం డక్కిలి ఎస్సై శివశంకర్ రావు మీడియాతో మాట్లాడుతూ డక్కిలి పోలీస్ స్టేషన్ కు వచ్చి మాచేత ఆవిష్కరించబడిన బి 2 ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని సమాజానికి మెరుగైన వార్తలని అందించి సమాజ అభివృద్ధికి సామాజ శ్రేయస్కు తోడ్పడవలసిందిగా కోరుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రవితేజ లక్ష్మీదేవి జహీర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీ చేయాలి

### -సంగీత వాయిద్య కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షులు ఎల్ వి చెన్నారావు

విజయవాడ:(శుభోదయం న్యూస్) :రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఖాళీగా ఉన్న వాయిద్య కళాకారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సంగీత వాయిద్య కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షులు ఎల్ వి చెన్నారావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నారావు ఆంధ్రప్రదేశ్ సంగీత వాయిద్య కళాకారుల సంఘం నూతన అధ్యక్షురాలిగా ఎస్ మీరాభీ, ఉపాధ్యక్షులు వి కృష్ణారావు, కార్యదర్శి కె శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఓ సునీత, కోశాధికారి ఎం నారాయణ, కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. సంగీత కళాకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సంఘం నూతన అధ్యక్షురాలు మీరా భీ మాట్లాడుతూ వాయిద్య కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ప్రతి జిల్లాలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గతంలో ఇచ్చిన విధంగా వాయిద్య పరికరాలను ఉచితంగా ఇవ్వాలని కోరారు. సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 51 డివిజన్ మాజీ కార్పొరేటర్ సుకాసి సరిత టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, టిడిపి మహిళలు, వాయిద్య కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండలో దేవాదాయ భూమి వివాదం శాంతి భద్రతలకు ముప్పు

సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి – జాలయ్య (శుభోదయం న్యూస్ ):-శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భూమిపై వివాదం కొనసాగుతోంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ భూమి తమదేనని స్పష్టంగా ప్రకటించినప్పటికీ, కొంత మంది వ్యక్తులు హక్కు కలిగి ఉన్నట్లు ప్రకటించుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.తాజాగా, ఈ భూమిలో తాత్కాలిక నిర్మాణాలను ధ్వంసం చేయడం, రక్షిత మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన పైప్‌లైన్ పనులు చేపట్టే ప్రయత్నం స్థానికుల వ్యతిరేకతకు దారితీయగా, వివాదం పోలీస్ స్టేషన్‌కు చేరింది. భూమి తమదేనని పేర్కొంటున్న వారు నిర్మాణాలను కొనసాగించేందుకు ప్రయత్నించగా, స్థానికులు అడ్డుకోవడం తోపులాటకు దారితీసింది.సమాచారం అందుకున్న ఎస్ఐ బి. మహేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం, సీఐ చావా హజరతయ్య సమక్షంలో పోలీస్ స్టేషన్‌లో చర్చలు జరిగాయి.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, సమస్యను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారు. దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖలు కలిసి వివాదానికి తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కటాకనిపల్లి, రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం




దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, దోర్నాల మండలంలోని కటాకనిపల్లి, రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్




గ్రామాలలో సాగు చేసిన మినుము, మిరప పంటలను సందర్శించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, ఫార్మర్ రిజిస్ట్రీ, %ాపీఖఝూాచీ, ానూూ% అప్ గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి %ూా%. చైతన్య కుమార్, %ఎనాూ% శ్వేత రైతులు పాల్గొన్నారు.

## మల్లిపల్లి చౌడమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని

### భక్తులు అన్నదానం కోసం షెడ్డు నిర్మిస్తాం ఎమ్మెల్యే అమిలినేని



క ళ్యా ణ ద ు ర్గ ం ఇంచార్జ్అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా గ్రామస్థులు ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ సీనియర్ నాయకులకు గ్రామ సర్పంచ్ గీతాంజలి, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ సర్పంచ్ చిక్కన్న, ఎంపీపీ మారుతమ్మ గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.. అడుగడుగునా జాతరకు విచ్చేసిన భక్తులను పాలకరిస్తూ ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి ఆలయ పూజారులు పూర్ణకుంబంతో తీసుకెళ్లి చౌడేశ్వరి అమ్మ వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదలు అందజేశారు.. అనంతరం ఆంజనేయ స్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు.. గ్రామస్థుల విన్నపం మేరకు ఆలయం పక్కన అన్నప్రసాదం కోసం స్వంత నిధులతో షెడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హామీ ఇచ్చారు..

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి... ఎమ్మెల్యే అమిలినేని

### విశాఖ ఉక్కుకు పునరుజ్జీవం తీసుకువచ్చారు ..

కళ్యాణదుర్గం ( ఈ నెల 23.01.2025 న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రజావేదిక వద్ద ఉదయం 8.00 గంటల నుంచి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మీడియా సమావేశంలో తెలిపారు.. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న యువత, టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పరిశ్రములు తీసుకురావటం కోసం దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు మనల్ని గుర్తించే విధంగా రక్తం ఇవ్వాలని పిలుపునిచ్చారు.. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటు వ్యక్తులకు అమ్మి వేయాలని చూశారని, ఎన్నికల సమయంలో విశాఖ ప్రజలు, ఉక్కు పరిశ్రమ ఉద్యోగులు చంద్రబాబు నాయుడు మాత్రమే పరిశ్రమ తరలిపోకుండా చూడగలరనే నమ్మకంతోనే ఓట్లు వేసి లక్షల మెజార్టీ ఇచ్చారని, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విశాఖ ఉక్కు ఆర్థికంగా బయటపడాలంటే 18 వేల కోట్లు అవసరమావుతాయని కోరగా కేంద్ర ప్రభుత్వం 11400 కోట్ల రూపాయలు ప్యాకేజీ అందించిందన్నారు అందుకోసం తీవ్రంగా శ్రమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.. రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న, సమస్య ఉంది అంటే వెంటనే స్పందించే గుణం కలిగిన మన యువ నాయకులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలుద్దామని ఎమ్మెల్యే అమిలినేని పిలుపునిచ్చారు .

శుభోదయం

సంపాదకీయం

## కృష్ణా నదీ జలాల వివాదం ఇంకెన్నాళ్లు?

### (విశ్లేషణ)

ప్రతి రాష్ట్రానికి నీటిపారుదల రంగం అత్యంత కీలకమైనది. దేశంలో ఉన్న ముఖ్యమైన నదులు అంతరాష్ట్ర స్వభావం కలిగినవి కావటంతో రాష్ట్రాల మధ్య నీటి పంపకంలో తగవులు ముందుకు వస్తున్నాయి. వీటిని తీర్చవలసిన కేంద్ర ప్రభుత్వాలు, ఆ తగవులను పెంచుతున్నాయే తప్ప పరిష్కారం చేయటం లేదు. కృష్ణా నదీ జలాల పంపకంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రాలమధ్య నిత్య తగవులుగా మార్చింది. కేంద్ర మంత్రివర్గం తెలుగు రాష్ట్రాల కృష్ణా నది నీటి పంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్ 2కు మోడీ ప్రభుత్వం అప్పగించటం అందులో భాగమే. భారతదేశంలోని గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదుల తర్వాత కృష్ణా పెద్ద నది. ఇది మహారాష్ట్ర, కర్నాటక నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాలమధ్య నీటి పంపకంకోసం ఆనాటి కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. దీనికి ఆర్‌ఎస్ బచావత్ అధ్యక్షులు కాగా, డి.ఎం బండారి, డిఎం సేన్‌లు సభ్యులుగా ఉన్నారు. ఇదే బచావత్ ట్రిబ్యునల్‌గా ప్రచారం పొందింది. కృష్ణా నదీ నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి, దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 1976లో దాన్ని ప్రకటించింది. అదనంగా వచ్చే నీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు 734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నది లో మిగులు జలాలను 330 టిఎంసిల అంచనా వేసి, అందులో 25% మహారాష్ట్రకు, 50% కర్ణాటకకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25% పేర్కొంది. మిగుల జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే పార్లమెంట్ జోక్యం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. 1976 నాటికి మిగులు జలాల తీర్పును కేంద్రం ఆమోదించకపోవటంతో తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు. బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియటంతో, దాన్ని పొడిగించకుండా అది ఉండగానే, జస్టిస్ బ్రిజేష్ కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్ ఎస్‌పి శ్రీవాస్తవ, జస్టిస్ డికె సేత్ సభ్యులుగా 2004 ఏప్రిల్‌లో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. శ్రీవాస్తవ మరణించగా ఆయన స్థానంలో బిపి దాస్‌ను నియమించింది. దీని పేరు కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ 2. దీన్నే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అని పిలిచారు. ఈ ట్రిబ్యునల్ 2007 జులైలో పని ప్రారంభించి, మూడు రాష్ట్రాల వాదనలు విన్న తర్వాత మొదటి ట్రిబ్యునల్ కేటాయింపులను కొనసాగిస్తూనే 75% 65% మధ్య ఉన్న 448 టిఎంసిల్లో మహారాష్ట్రకు 81 టిఎంసిల, కర్ణాటకకు 177 టిఎంసిలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి 190 టిఎంసిలను అంతకు ముందు కేటాయింపుల అదనంగా కేటాయిస్తూ 2010లో తీర్పును వెలువరించింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కి 1001, కర్ణాటకకు 911, మహారాష్ట్రకు 666 టిఎంసిలుగా పేర్కొంది. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నదీ జలాల సమస్య ముందుకు వచ్చింది.ఈ వివాదం గత విభేదాల నేపథ్యంలో వచ్చినవే. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం, కుడి, ఎడమ కాల్వల నిర్మాణం, వాటికి నీటి విడుదల విషయాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదన ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ముందుకు తెచ్చింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా వీటినే కెసిఆర్ చెబుతూ వచ్చారు. ఈ అభిప్రాయం ప్రజల్లోకి వెళ్లింది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టిఎంసిల నీటిని ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు పంపకం చేయటం జరిగింది. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఆంధ్రాకు ఎక్కువ నీటి కేటాయింపులు రావడాన్ని దిగువన ఉండటం వంటి కారణాలు చెబుతున్నారు. ఇంతకు ముందు ట్రిబ్యునల్ తీర్పుల్లో తెలంగాణ లేదు కాబట్టి, దాని వాదన వినేందుకు కొత్త ట్రిబ్యునల్ కావాలని తెలంగాణ కోరుతున్నది. దాని కోసం 2014లో కేంద్రానికి లేఖ రాసింది. కొత్త ట్రిబ్యునల్ గురించి మాట్లాడ కుండా కేంద్రం మాత్రం పాత ట్రిబ్యునల్‌ను రెండు సంవత్సరాలను పొడిగించింది.తిరిగి కేటాయింపుల కొత్తగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. ఎపి, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి తగవులు పరిష్కరం కావటం ఇష్టం లేని మోడీ ప్రభుత్వం, వివాదం సుదీర్ఘ కాలం కొనసాగేలా రెండు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది. ఇది మోడీ ప్రభుత్వ మోసపూరిత నిర్ణయం.కృష్ణా నదీ నీటి జలాలు నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వివాదాలు కూడా ఆ పరిధిలోనే ఉన్నాయి. మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులో నాలుగు రాష్ట్రాలు ఉండాలి. మహారాష్ట్ర, కర్నాటకను మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి మినహాయించటమంటే, వాటిని వివాదం నుండి తప్పించటమే. తెలంగాణ, ఎపిలు వివాదంలో కూరుకుపోయేటట్లు చేయటమే. ఆచరణలో అదే జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి తగవు ప్రారంభమైంది. ఇది మోదీ ప్రభుత్వం సృష్టించినదే. మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కృష్ణా డెవలప్‌మెంట్ బోర్డును వ్యతిరేకించకపోవటం రెండు రాష్ట్రాలు చేసిన తప్పిదం.కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పడినా సమస్యల పరిష్కారానిక చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలమైంది. అప్పుడప్పుడు సమావేశమై అవసరాలకు రెండు రాష్ట్రాలకు ఎంత నీరు విడుదల చేయాలనే నిర్ణయాలు తప్ప సమస్యల పరిష్కారంవైపు బోర్డు వెళ్లలేదు. బోర్డు ఏర్పాటు వలన రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఎక్కువయ్యాయి. అనేక సార్లు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును పక్కనపెట్టి రెండు రాష్ట్రాలు నీటి పథకాలను ప్రకటించటం ప్రారంభించాయి. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతానికి నీరు అందించేందుకు ఎపి ప్రభుత్వం, ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రకటించిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం విస్తరణ, సంగమేశ్వర, హంద్రీనీవా పథకాల పూర్తికి నిర్ణయించటం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్ట్, పాలమూరు- రంగారెడ్డి, భక్త రామదాసు, మిషన్ భగీరథ, నెట్టింపాడు ప్రాజెక్టుల నిర్మాణం గురించి మాట్లాడుతున్నది. కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అపెక్స్ కౌన్సిల్ అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి నీటి పంపకం చేయాలని, పాత పంపకాలను పక్కన పెట్టి 50:50% నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఉన్నది. ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది. మోడీ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రతిపాదనకు అమోదం తెలపలేదు. ఈ నేపథ్యంలో నరేంద్ర మోడీ అధ్యక్షతన 6 -అక్టోబర్ 20-23 జరిగిన మంత్రివర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్ -2 కు అప్పగించటం జరిగింది. విభజన చట్టంలోని సెక్షన్ 5(1) (నియమిత తేదీ నుంచి 10 సంవత్సరాలకు మించని కాలానికి నిర్ణయం) కింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణా జలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్‌కు విభజన సెక్షన్‌లోని 89కి లోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది. ఈ ట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాల సేకరించడంతోపాటు, అంతర్ రాష్ట్ర నదీ జలాల చట్టం 1956 సెక్షన్ (3)కి లోబడి పరిష్కారం చేస్తుందని చెప్పింది. తెలంగాణ ప్రతిపాదనను ఆమోదించకుండా ట్రిబ్యునల్ -1 ప్రకారమే నీటి పంపకాలు జరుగుతాయని చెబుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం అకస్మాత్తు కృష్ణా జలాల పరిష్కార బాధ్యత కృష్ణా వాటర్ డిస్పూట్ ట్రిబ్యునల్- 2కి అప్పగించటం వెనక 2023లో తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో లబ్ధి పొందటం కోసమే! ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ కృష్ణా జలాల పంపకం కోసం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నదీజలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం జరిగిందనే అభిప్రాయ రాష్ట్ర ప్రజల్లో ఏర్పడింది. దీన్ని గమనించిన మోడీ ప్రభుత్వం ఎన్నికల ప్రయోజనం కోసం రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాన్ని ట్రిబ్యునల్ 2కి అప్పగించింది. కేంద్ర నిర్ణయాన్ని టి కెసినాఆర్ ప్రభుత్వం స్వాగతించింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకిస్తూ ప్రధాని మోడీకి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కృష్ణా నది నీటి పంపకాల విషయంలో మోడీ ప్రభుత్వ వివక్షను, విభజించే విధానాలను అర్థం చేసుకోవాలి. గోదావరి, కృష్ణా నదుల నీటిని రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. కృష్ణా వాటర్ డిస్ట్రిబ్యూటర్ ట్రిబ్యునల్‌ను నాలుగు రాష్ట్రాలకు వర్తింపచేయాలని ప్రజలు సమష్టిగా డిమాండ్ చేయాలి.

# లోకేష్ డిప్యూటీ సీఎం..మాట్లాడొద్దంతే !



గత మూడు రోజులుగా మీడియాలో ఎటు చూసినా ఒకటే గోల. ఒక్కటే చర్చ. ఒక్కటే మాట. ఇదంతా దేని గురించి అంటే నారా లోకేష్ ని అర్జెంటుగా డిప్యూటీ సీఎం చేయాలని. అన్న గారి వర్ధంతి వేళ కడపకు వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే పొలిట్ బ్యూరో మెంబర్ శ్రీనివాసరెడ్డి నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం ని చేయాలని అ విధంగా మూడవ తరాన్ని నాయకత్వ స్థానంలో ముందు పెట్టాలని కోరారు. / అంతే ఆ రచ్చ అలా మొదలై ఈ రోజుకీ ఆగడంలేదు. నెల్లూరు జిల్లాల్కు చెందిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందుకున్నారు. నారా లోకేష్ కి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాల్సిందే అంటూ రాగం కలిపారు. ఇక పిఠాపురం వర్మ జత చేరారు. ఆయన కూడా నారా లోకేష్ డిప్యూటీ సీఎం అయితే తప్పేంటి అన్నారు. ఇదంతా కార్యకర్తల మనోభావాలకు ప్రతీక అని మరో అడుగు ముందుకేశారు. రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అయితే నారా లోకేష్ డిప్యూటీ సీఎం ఏంటి ఏకంగా సీఎం కావాలని కూడా మాట్లాడారు. హెూం మంత్రి అనిత అయితే నారా లోకేష్ నుదిటిన ఏమి రాసి ఉంటుందో అదే జరుగుతుందని దానిని ఎవరూ ఆపలేరంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. అంతా దైవేచ్ఛ అని కూడా వేదాంతం వల్లించారు. ఇలా ఒక వైపు అంతా నారా లోకేష్ డిప్యూటీ సీఎం అంటూ ప్రచారం హెూరెత్తిస్తున్న వేళ జనసేన నుంచి ధీటుగా బదులు వస్తోంది. వారు సైతం మా నాయకుడు పవన్ కళ్యాణ్ సీఎం అయితే లోకేష్ డిప్యూటీ సీఎం అంటూ కొత్త డిమాండ్ ముందుకు తెస్తున్నారు. ఇలా కూటమిలో సడెన్ గా ఈ రకమైన డిమాండ్లతో రాజకీయ రచ్చ పీక్స్ చేరుతున్న నేపథ్యంలో తెలుగుదేశం అధినాయకత్వం అలెర్ట్ అయింది. ఆపండి అంటూ తమ్ముళ్లకు పార్టీ సీనీయర్లకు సూచించింది. నారా లోకేష్ సీఎం అన్న ప్రచారానికి ఇంతటితో ఫుల్ స్టాప్ పెట్టాలని కూడా కోరింది. లోకేష్ డిప్యూటీ సీఎం అంటే అదంతా సాఫీగా జరిగేలా కనిపించడం లేదు, పైపెచ్చు సీన్ లోకి జనసేన వచ్చేసింది. ఆ పార్టీ నేతలు సరికొత్త డిమాండ్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో తమ్ముళ్ళకు జన సైనికులకు మధ్య డైలాగ్ వార్ స్టార్ట్ అయిపోయింది. ఈ నేపథ్యాన్ని అంతా చూసిన హై కమాండ్ ఆ మాట ఎత్తొద్దు అంటూ కఠినమైన ఆదేశాలనే జారీ చేసింది.దీనిని అతి ఉత్సాహంగా కూడా పేర్కొంది. దానిని వదులుకోవాలని నేతలకు సున్నితంగానే సూచించింది. ఎవరికి తోచిన తీరులో వారు వ్యక్తిగత అభిప్రాయాలు మాట్లాడవద్దు అంటూ కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏకంగా టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం టీడీపీ అధికార ప్రతినిధులకు స్వయంగా ఫోన్లు చేసి మరీ నోటికి తాళాలు వేయాలని కూడా కోరిందని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఇది ఎటు నుంచో మొదలై ఎటో పోతోందని అధినాయకత్వం గ్రహించింది అంటున్నారు. ఆ మీదటనే ఆగ్రహించింది అని కూడా చెబుతున్నారు సున్నితమైన అంశాలు ఈ విధంగా రాజకీయ ప్రకటనలు మారి కూటమిలోని ప్రధాన పార్టీల మధ్య సోషల్ మీడియా వార్ కి దారి తీయడం ఏ విధంగానూ శ్రేయస్కరం కాదని భావించే ఆదిలోనే తుంచేసింది అని అంటున్నారు. ఇక మీదట ఎవరైనా ఈ అంశం మీద మాట్లాడితే మాత్రం వారు కచ్చితంగా పార్టీ గీత దాటిన వారే అవుతారని అంటున్నారు. మొత్తం మీద టీడీపీ హైకమాండ్ అయితే ఈ ప్రకటనల విషయంలో ఎలాంటి పొంగిపోవడం అన్నది జరగలేదు అంటున్నారు. చంద్రబాబు రాజకీయ చాణక్యుడు ఆయనకు ఎపుడేమి చేయాలో బాగా తెలుసు అని అంటున్నారు. అందుకే ఈ ఇష్యూని ఇంతటిలో క్లోజ్ చేస్తున్నారు అని అంటున్నారు. మొత్తానికి లోకేష్ కి డిప్యూటీ సీఎం అన్నది మెల్లగా పొగగా మారి నిప్పుగా పరివర్తన చెందకముందే దానిని ఆర్పేశారు అని అంటున్నారు. మరి దీని పర్యవసానాలు శాంతంగా ప్రశాంతంగా ఉండనీయిస్తాయా అన్నదే చర్చగా ఉంది అంటున్నారు. చూడాలి మరి ఏమి జరగనుందో.

# మహా కుంభమేళా అగ్ని ప్రమాదంపై ప్రభుత్వ నివేదిక..! ప్రధానికి సీఎం వివరణ..!! అసలు ఏం జరిగిందంటే...



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా భక్తులతో కళకళలాడుతోంది. నిజంగానే యావత్ దేశవ్యాప్తంగా ఓ పండుగ వాతావరణం కనిపిస్తోంది. ఎక్కడా నలుగురు మాట్లాడుకుంటున్న ఈ విషయాన్నే చర్చించుకుంటున్నారు..యూపీలోని ప్రయాగ్?రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాను దర్శించుకునే అదృష్టం మాకు ఉందో లేదో అనుకుంటున్నారు. ఎలాగైనా సంగమ స్నానానికి మన జన్మ ధన్యం అయినట్టే అనుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం వచ్చిన ఓ వార్త ప్రజల్ని కాస్త ఉలిక్కి పడేలా చేసింది. కోలాహలంగా సాగుతున్న మహా కుంభమేళాలో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కుంభమేళాకు వచ్చిన భక్తులు వేసుకున్న గుడారాల్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆదివారం సాయంత్రం జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 40 గుడిసెలు, ఆరు గుడారాలు దగ్ధమయ్యాయి. కాగా, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిసింది. ఆదివారం ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధిత ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి వివరించినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, జరిగిన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు సాగించారు. పరిస్థితి పూర్తి అదుపులో ఉందని ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్ర కుమార్ మందార్ తెలిపారు. మహాకుంభమేళా ప్రాంతంలో పాత, కొత్త రైల్వే వంతెనల మధ్య ఉన్న సెక్టార్ 19లోని కరపత్రిజీ క్యాంపు సమీపంలోని గీతా ప్రెస్ క్యాంపులోని వంటగదిలో సాయంత్రం 4:10 గంటలకు మంటలు చెలరేగాయి. ఈ మంటలు క్షణాల్లో ఎక్కువ దూరం వ్యాపించాయి. అలా అంటుకున్న మంటలు శ్రీ సంజీవ్ ప్రయాగకు చెందిన గుడిసెలు, గుడారాలను ధ్వంసం చేసింది. అగ్నిమాపక దళం సిబ్బంది, పోలీసులు, పరిపాలనా బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు పదిహేను అగ్నిమాపక



యంత్రాలను రంగంలోకి దింపారు. ప్రతి ఒక్కరినీ సురక్షితంగా అక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తరలించారని అని చీఫ్ ఫైర్ ఆఫీసర్ ప్రమోద్ శర్మ తెలిపారు. ఈ మేరకు.. అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ప్రయాగ్‌రాజ్), భాను భాస్కర్ మాట్లాడుతూ ఆధునిక పరికరాలతో మంటలను వేగంగా ఆర్పివేశామని చెప్పారు. సిలిండర్ పేలుడు కారణంగా మంటలు చెలరేగినట్టుగా గుర్తించారు. దీంతో ముందుస్తుగానే అ ( ్ర వ ం త ్ ఎ ె ై న యంత్రాంగం%ొ% ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు గానూ ప్రమాద స్థలంలోని అన్ని గ్యాస్ సిలిండర్‌లను అక్కడ్నుంచి తరలించివేసినట్టుగా చెప్పారు. గీతా ప్రెస్ క్యాంపులోని కిచెన్‌లో చిన్న సిలిండర్‌తో టీ తయారు చేస్తుండగా గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. ప్రమాద జరిగిన వెంటనే అక్కడ నెలకొన్న గందరగోళం మధ్య ఒక వ్యక్తి అక్కడ్నుంచి తప్పించుకునే ప్రయత్నంలో అతని కాలికి గాయమైందని చెప్పారు. అతడు అపస్మారక స్థితిలో వెళ్లటంతో వెంటనే అతన్ని ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూప్ మెడికల్ కాలేజీలో చేర్చారు.అతని పరిస్థితి నిలకడగా ఉందని, ఎటువంటి ప్రాణాపాయం లేదని అధికారులు తెలిపారు. దాదాపు 40 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా మేరకు.. 45 రోజుల మహా కుంభ్ జనవరి 13న ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభమైంది. ఇది ఫిబ్రవరి 26న ముగుస్తుంది. అధికారుల ప్రకారం, ఈ కార్యక్రమం కోసం 1.6 లక్షల టెంట్లు, 50,000 దుకాణాలు ఏర్పాటు చేశారు. కాగా, ఆదివారం ఒక్కరోజే దాదాపు 46.95 లక్షల మంది యాత్రికులు సంగమాన్ని సందర్శించారు. ఇప్పటివరకు మొత్తం 7.72 కోట్ల మంది యాత్రికులు వచ్చారని అధికారులు వెల్లడించారు. మరోవైపు మహా కుంభమేళ సందర్భంగా లక్షలాది మందికి ఉపాధి లభిస్తోంది. 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాల సృష్టి జరిగిందని గ్లోబల్ టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ అంచనా వేసింది. ఒక్క పర్యాటక, ఆతిథ్య రంగాల్లోనే సుమారు 4.5 లక్షల మందికి ఉపాధి లభించవచ్చని తెలిపింది.

# ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో స్పెషల్ అట్రాక్షన్ ఇదే.. తొలిసారిగా..




ప్రత్యర్థులకు ధీటుగా భారత సైన్యం అస్త్రశస్త్రాలను సన్నద్ధం చేసుకుంటోంది. గణతంత్ర దినోత్సవం (%=వజూబఎశ్రీఅష ఋఎ% 2025) సందర్భంగా జనవరి 26న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే పరేడ్‌లో తన సైనిక సంపత్తిని భారత త్రివిధ దళాలు ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి కూడా శత్రు దేశాల వెన్నులో వణుకు పుట్టించే క్షిపణులు, ఆయుధాలను భారత్ పరేడ్‌లో ప్రదర్శిస్తుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకొన్న ప్రళయ్ క్షిపణి ని తొలిసారిగా రిపబ్లిక్ డే పరేడ్‌లో రక్షణ శాఖ ప్రదర్శించనుంది. సోమవారంనాటి మీడియా సమావేశంలో రక్షణ శాఖ కార్యదర్శి ఆర్ఎస్ సింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రళయ్ క్షపణులు భారత అమ్ముల పొదిలో చేరడంతో మన రక్షణ వ్యవస్థ మరింత బలోపేతమయ్యింది. బ్రహ్మోస్ క్షిపణులు, మల్టీ బ్యారల్ రాకెట్ లాంఛర్లు, టీ-90 ట్యాంకర్లు, నాగ్ క్షిపణుతో పాటు ప్రళయ్ క్షిపణిని ఈ సారి పరేడ్‌లో ప్రదర్శించనున్నారు.

**ప్రళయ్ క్షిపణుల విశిష్టత..**

అటు చూస్తే పాక్... ఇటు చూస్తే చైనా. ఇప్పుడు పక్కలో బల్లెంలా బంగ్లాదేశ్ కూడా తయారయ్యింది. భారత భూబాగంపై కన్నేసి%ొ% ఎప్పుడెప్పుడు కాజేద్దామా? అని డ్రాగన్ కన్నేసి కూర్చున్నాయి. శత్రువుకు శత్రువు మిత్రుడన్నట్టుగా.. పాక్, చైనాలు తోడుదొంగల్లా మారి సైనిక కుట్రలు చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా డ్రాగన్ కంట్రీ.. అత్యాధునిక సైనిక సంపత్తితో విర్రవీగుతోంది. తరచూ దేశ నియంత్రణ రేఖ వెంబడి కయ్యానికి కాలుదువ్వుతోంది. మొన్నటి వరకు భారత్‌కు మిత్ర దేశంగా ఉన్న బంగ్లాదేశ్ కూడా భారత్‌పై విషం చిమ్ముతోంది. బంగ్లాదేశ్ కొత్త పాలకులు సైతం తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందంగా భారత్ దశాబ్దాలుగా చేసిన మంచిని మరచి ఎగిరెగిరిపడుతున్నారు. అందుకే శత్రు దేశాలకు ధీటుగా తన ఆయుధ సంపత్తి, సైనిక సన్నద్ధతను పెంచుకునేందుకు ఇండియన్ ఆర్మీ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా రూపొందించిన అద్భుత అస్త్రమే ప్రళయ్ క్షిపణి. డీఆర్‌డీవో పరీక్షల అనంతరం ఇటీవల భారత అమ్ముల పొదిలో ప్రళయ్ క్షిపణులు చేరాయి. 150 నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను చేధించే సామర్థ్యం ఈ క్షిల పణుసొంతం. భూతలం నుంచి భూతలం పైకి, నేల నుంచి నింగిపైకి ఈ క్షిపణిని ప్రయోగించే అవకాశం ఉంటుంది. ఇవి తక్కువ దూరంలోని టార్గెట్‌ను ఈజీగా.. అత్యంత కచ్చితత్వంతో ఛేజ్ చేస్తాయి. ఈ మిస్సైల్స్‌ను మొబైల్ లాంచర్లతో ప్రయోగించవచ్చు. వీటిని క్వాసీ బాలిస్టిక్ మిస్సైల్స్‌గా పిలుస్తారు. ఇవి బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైల్స్ రెండింటి లాగా పనిచేస్తాయి. భారత రక్షణ రంగ వ్యూహంలో భాగంగా దేశ ఉత్తర సరిహద్దులను బలోపేతం చేయడానికి ప్రళయ్ క్షిపణి సేవలను వాడుతున్నారు.

## రాహుల్ వ్యాఖ్యలకు 5 లీటర్ల పాలు నేలపాలు
# విచిత్రంగా కేసు వేసిన బీహార్ వాసి



పాట్నా : లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీహార్ నివాసి షాక్‌కి గురై అతని చేతిలో ఉన్న పాలు ఒలకబోశాడు. ఆ పాల విలువ అక్షరాల రూ. 250లు. దీంతో విచిత్రంగా రూ. 250లు నష్టపోయాయని ఓ బీహార్ నివాసి పోలీసులను ఆశ్రయించి రాహుల్‌పై కేసు నమోదు చేశాడు. లోక్‌సభ ప్రతిపక్షనేతపై కేసు పెట్టిన ఆ వ్యక్తి ఎవరంటే బీహార్‌లోని సోనూపూర్ గ్రామానికి చెందిన ముకేష్ చౌదరి. రాహుల్ గాంధీ గత వారం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అయోధ్యలో రామమందిరం నిర్మించిన రోజే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్న వ్యాఖ్యలపై స్పందించారు. బిజెపి ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని, మోహన్‌భగవత్ దేశ ప్రజల్ని అవమానించేలా వ్యాఖ్యానించారని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలకు బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో సోనూపూర్ గ్రామానికి చెందిన ముఖేష్ చౌదరి షాక్‌కి గురయ్యారట. దీంతో అతని చేత్తో పట్టుకున్న బకెట్లోని ఐదు లీటర్ల పాలు నేలపాలయ్యాయట. రాహుల్ వ్యాఖ్యలకు ఆయన దిగ్భ్రాంతికి గురయ్యాయని, దేశ సార్వభౌమత్వం గురించి బెదిరిస్తున్నారని ముఖేష్ రాహుల్‌పై కేసు నమోదు చేశారు. రోసెరా సబ్ డివిజన్‌లోని సివిల్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కాపీని ఆయన మీడియాకు కూడా చూపించారు. రాహుల్ గాంధీపై దేశద్రోహానికి సంబంధించిన 152 సెక్షన్‌లతో సహా వివిధ భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరి ఈ విచిత్రమైన కేసును ఈ పిటిషన్‌ను కోర్టు విచారణ జరపనుందో లేదో తెలియదు.

## రాష్ట్రఅభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి



నంద్యాల - అర్బన్ : కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామిత్తలు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడం, కేంద్ర ప్రభుత్వం ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం 11 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించడం చంద్రబాబు పరిపాలనకు నిదర్శనమని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ .. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం అభివృద్ధి చెందుతున్న నగరాలలో మొదటిది. గత ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు కాకుండా పరిశ్రమలను మూసేందుకు ఎక్కువ కృషి చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఏపీ అభివృద్ధి కోసం ఇతర దేశాలలో ఉన్నటువంటి మన ప్రాంత పారిశ్రామికవేత్తల ద్వారా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. నెల్లూరు జిల్లా రాయపట్నం ప్రాంతంలో బిపిసిఎల్ ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టులతోపాటు పిన్నాపురం గ్రీన్ పార్క్ ఓర్వకల్లు డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాజెక్టు అలాగే నదుల అనుసంధానంతో రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృత నిశ్చయంతో ఉన్నారు. రానున్న రోజులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుంది' అని ఆయన అన్నారు. నంద్యాల అభివృద్ధి లో నియోజకవర్గ ప్రజలు సహకరించాలని మన నంద్యాల, మన అభివృద్ధి లో అందరం భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

## సిఎం, డిప్యూటీ సీఎం అంశం పక్కనపెట్టి పాలనపై దృష్టి



పాలకొల్లు : రాష్ట్రంలో సిఎం, డిప్యూటీ సీఎం అంశం పక్కనపెట్టి పాలనపై శ్రద్ధ వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పాలకొల్లు మున్సిపాలిటీలో మంగళవారం అభివృద్ధి పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. '2014-19లో టిడిపి ప్రభుత్వం కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు గత ప్రభుత్వం హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి, విధ్వంసానికి గురయ్యాయి. తిరిగి ఆ పనులను పూర్తిచేసేలా దృష్టి పెట్టాం. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో 14 - 15వ ఆర్థిక సంఘం నిధులు, కోట్ల రూపాయలను దారి మళ్లించి పురపాలక సంఘాలను నిర్వీర్యం చేసింది. చెత్త మీద కూడా పన్నువేసి ప్రజలపై భారం మోపిన వైసిపి చెత్త పాలన చూశాం. జగన్ చెత్త పాలనతో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించకుండా బ్యాంకులో తాకట్టుపెట్టి 5 వేల కోట్లను దారి మళ్లించి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారం మోపారు. 80 శాతం పైన పూర్తయి ఉన్న టీడ్కో ఇళ్ళను వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయమని సిఎం ఆదేశించారు. స్వచ్ఛభారత్ కోసం కేంద్రం ఇచ్చిన నిధులకు గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వాటా కూడా కనీసం చెల్లించక పోవడంతోనే చెత్త పేరుకుపోయి అనారోగ్యపు ప్రదేశ్ గా మారింది' అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నరసాపురం ఆర్డిఓ దాసిరాజు మున్సిపల్ కమిషనర్ విజయ సారధి పాల్గొన్నారు.

## పొద్దెక్కినా వీడని పొగమంచు..!



చిలకలూరిపేట (గుంటూరు) : పొద్దెక్కినా పొగమంచు వీడటం లేదు.. చిలకలూరిపేట ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరిగి మంచు దట్టంగా కురుస్తోంది. గత 15, 20 రోజుల నుంచి సాయత్రం 5, 5.30 గంటలకల్లా చీకటి పడిపోయి మంచుతో కూడిన చలి గాలులు మరుసటి రోజు ఉదయం 7, 8 గంటల వరకు వీస్తున్నాయి. దీంతో రోడ్ల పై వెళ్లే వారికి, వాహనాలకు ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చేంతవరకు కనిపించటం లేదు. దీంతో ప్రొద్దున్నే వాకర్స్, వాహన చోదకులు, చలి కాలంలో వచ్చే జబ్బులతో ఊపిరి ఆడక నానా ఇబ్బందులు పడుతున్నారు. సుమారుగా జనవరి, ఫిబ్రవరి నెల మధ్య వరకు ఈ దట్టమైన మంచు, చలి ఉండే అవకాశం ఉందంటున్నారు. వాహన చోదకులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. రహదారి ప్రమాదాలకు గురికాక తప్పదు. రోడ్లు ఎత్తు పల్లాలు, మలుపులు ఉండటంతో ఆయా ప్రదేశా ల్లో మరింత జాగ్రత్తగా వాహనాలు నడపడం చాలా అవసరం. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందేవారు, క్షతగాత్రులుగా మారుతున్న వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. మంచు కురుస్తున్న కారణంగా వాహనాలను నడిపే వారు తగు జగ్రత్తలు తీసుకుంటూ నెమ్మదిగా నడపాలని పోలీసులు, మోటారు తనిఖీ అధికారులు సూచిస్తున్నారు. మంచు తీవ్రత ఎక్కువగా ఉంటే మంచు తగ్గే వరకు వాహనాలను పార్కింగ్ ప్రాంతాల్లో రక్షణ ప్రదేశాల్లో పెట్టుకుంటే మంచిదని అధికారులు చెబు తున్నారు.

# పాత వాటాలా.. కొత్త వాటాలా..

### కృష్ణా జలాలపై మళ్లీ పంచాయతీ
### పాతవే కొనసాగించాలంటున్న ఏపీ
### సగం వాటా కోసం తెలంగాణ పట్టు
### కృష్ణా బోర్డు నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ



అమరావతి: ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన కృష్ణా జలాల్లో వాటాలపై తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ వివాదం తలెత్తింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో తమకు సగ భాగం కేటాయించాలని తెలంగాణ సర్కార్ పట్టుబడుతుండగా.. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమల్లోకి వచ్చే వరకూ పాత వాటాల (ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు) ప్రకారమే పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ వివాదాన్ని అపెక్స్ కౌన్సిల్ అజెండాలో చేర్చి పరిష్కరించాలని కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి కృష్ణా బోర్డు ఛైర్మన్ అతుల్‌జైన్ నివేదించారు. అయితే నీటి వాటాలు తేల్చే అంశంపై అపెక్స్ కౌన్సిల్ జోక్యం చేసుకోబోదని.. రెండు రాష్ట్రాలతో మీరే సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని కృష్ణా బోర్డుకు కేంద్ర జల్ శక్తి శాఖ నిర్దేశించింది. దీంతో నీటి వాటాలే ప్రధాన అజెండాగా మంగళవారం హైదరాబాద్ జలసౌధలోని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కార్యాలయంలో నిర్వహిస్తున్న బోర్డు 19వ సర్వ సభ్య సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఏపీ ప్రభుత్వం తరపున జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఈఎన్‌సీ ఎం. వెంకటేశ్వరరావు, తెలంగాణ తరపున నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ జి.అనిల్‌కుమార్, బోర్డు సభ్య కార్యదర్శి డీఎం రాయ్‌పురే తదితరులు పాల్గొననున్నారు. ఇరు ప్రభుత్వాలు సూచించిన అంశాలతోపాటు మొత్తం 30 అంశాలతో కృష్ణా బోర్డు సమావేశం అజెండాను రూపొందించింది.

అజెండాలో కృష్ణా బోర్డు ప్రతిపాదించిన అంశాలు..

కృష్ణా బోర్డు కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌కు తరలింపు బోర్డు పరిధిని నిర్దేశిస్తూ కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అమలు రెండు రాష్ట్రాల్లోని అనధికార ప్రాజెక్టులకు అనుమతులపై గెజిట్‌లో కేంద్రం విధించిన గడువు ముగియడంతో వాటికి నీటి విడుదలపై చర్చ రెండో విడతలో 9 టెలిమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు నిధుల కేటాయింపు

ఏపీ ప్రతిపాదించిన ప్రధానాంశాలు..

శ్రీశైలం, నాగార్జునసాగర్, ఇతర ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకి తెలంగాణ ప్రభుత్వం అప్పగించే వరకు సాగర్ కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలను ఉపసంహరించుకోవాలి. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ చేపట్టిన సుంకిశాల ఇన్‌టెక్ వెల్ నిర్మాణాన్ని అడ్డుకోవాలి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను ఏపీకి ఇవ్వాలి. పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకి మళ్లించడానికి బదులుగా సాగర్ ఎగువన 45 టీఎంసీల కృష్ణా జలాలను వాడుకునే అవకాశాన్ని గోదావరి ట్రిబ్యునల్ కల్పించింది. ఆ 45 టీఎంసీలను తెలంగాణ సర్కార్ పాలమూరు-రంగారెడ్డికి కేటాయించడానికి ఎలాంటి హక్కులు లేవు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా అదనంగా 15 టీఎంసీల తరలింపు పనులకు గెజిట్ నోటిఫికేషన్‌లో అనుమతుల నుంచి మినహాయింపు కల్పించడం సరికాదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు ఏపీ, తెలంగాణ సరిహద్దుల వద్ద తగినంత నీటి సరఫరా జరగడం లేదు. అనుమతులు లేకుండా తెలంగాణ చేపట్టిన అచ్చంపేట, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనులను అడ్డుకోవాలి.

తెలంగాణ ప్రతిపాదించిన ప్రధానాంశాలు..:

? నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ, యాజమాన్యాన్ని తెలంగాణకే అప్పగించాలి. డ్యామ్‌ల భద్రత చట్టం 2021 ప్రకారం సాగర్ నిర్వహణ, పర్యవేక్షణ కార్యకలాపాలు తెలంగాణ పరిధిలోకే వస్తాయి. రాష్ట్ర విభజన నాటి నుంచి సాగర్ స్పిల్ వే, కుడి, ఎడమ కాలువ రెగ్యులేటర్ల నిర్వహణ, పర్యవేక్షణ తెలంగాణ చేతిలో ఉండగా.. 2023 నవంబర్ 28న ఏపీ తన ఆ్యదీనంలోకి సగం స్పిల్ వేను తీసుకోవడం సరికాదు. తెలంగాణ వాడుకోకపోవడంతో నాగార్జునసాగర్‌లో మిగిలిపోయిన తమ వాటా జలాలను తదుపరి నీటి సంవత్సరంలో వాడుకోవడానికి అనుమతించాలి. సాగర్ టెయిల్‌పాండ్ డ్యామ్ గేట్ల నిర్వహణను తెలంగాణకే అప్పగించాలి. ఆర్డీఎస్ ఆనకట్ట ఆధునికీకరణకు ఏపీ అడ్డుకోకుండా సహకరించాలి.ఆర్డీఎస్ కుడి కాలువ పనులు చేపట్టకుండా ఏపీని అడ్డుకోవాలి.ఏపీ నీటి వినియోగాన్ని కచ్చితంగా లెక్కించడానికి శ్రీశైలం, సాగర్, ప్రకాశం, సుంకేశుల బ్యారేజ్ వద్ద టెలిమెట్రీ స్టేషన్లు ఏర్పాటు చేయాలి. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం హైదరాబాద్ తాగునీటికి తీసుకున్న జలాల్లో 20 శాతాన్నే లెక్కించాలి.రాయలసీమ ఎత్తిపోతలతో సహా అనుమతుల్లేకుండా కృష్ణా బేసిన్‌లో ఏపీ చేపడుతున్న ఇతర ప్రాజెక్టులు, ఎస్ఆర్ఎంసీ కాలువ లైనింగ్ పనులను నిలుపుదల చేయాలి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు, ఎస్ఆర్‌బీసీ, గాలేరు-నగరి, తెలుగు గంగ, హంద్రీ-నీవా, నిప్పులవాగు ఎస్కేప్ చానల్ ఇతర మార్గాల ద్వారా బేసిన్ వెలుపలి ప్రాంతాలకు కృష్ణా జలాలను ఏపీ తరలించకుండా నిలువరించాలి. ఏపీ పరిధిలో శ్రీశైలం జలాశయం ప్లంజ్ పూల్‌కి అత్యవసర మరమ్మతులు నిర్వహించాలి.

ఏ నిర్ణయం తీసుకుంటుందో?

కృష్ణా నదిలో 75% లభ్యత ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలను బచావత్ ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ-1) కేటాయించింది. విభజన నేపథ్యంలో కృష్ణా జలాల వినియోగంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తకుండా 2014 మే 28న కేంద్రం కృష్ణా బోర్డును ఏర్పాటు చేసింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన నీటి కేటాయింపుల ఆధారంగా 2015-16 నీటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు 512.06, తెలంగాణకు 298.94 టీఎంసీలను పంపిణీ చేస్తూ 2015 జూలై 18-19న కేంద్ర జల్ శక్తి తాత్కాలిక సర్దుబాటు చేసింది. ఇక ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో లభ్యతగా ఉన్న జలాల్లో ఆంధ్రప్రదేశ్ 66%, తెలంగాణ 34% వాడుకునేలా 2017-18 నీటి సంవత్సరంలో రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. 2018-19, 2019-20, 2020-21, 2021-22, 2022-ఌ%23 సంవత్సరాల్లో బోర్డు సర్వ సభ్య సమావేశాల్లో రెండు రాష్ట్రాలతో చర్చించి అదే పద్ధతి ప్రకారం కృష్ణా బోర్డు నీటిని పంపిణీ చేసింది. కానీ 2023-24కి సంబంధించి నీటి పంపకాలపై 2023 మే 10న నిర్వహించిన కృష్ణా బోర్డు సభ్య సమావేశంలో తమకు 50% వాటా కావాలని తెలంగాణ జలవనరుల శాఖ ముఖ్యేయుక ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. దీన్ని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ముఖ్య కార్యుదర్శి తోసిపుచ్చారు. దీంతో కృష్ణా జలాల లభ్యత, అవసరాలపై ఎప్పటికప్పుడు చర్చించి కేటాయింపులు చేసే బాధ్యతను కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీకి అప్పగించింది. దీనిపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాత పద్ధతి ప్రకారమే ఉమ్మడి ప్రాజెక్టుల్లో 66% ఏపీకి, తెలంగాణకు 34% పంపిణీ చేస్తూ కృష్ణా బోర్డు తుది నిర్ణయం తీసుకుంది.

# ఆ చల్లని సముద్రగర్భంలో... ఆక్సిజన్ పుడుతోంది!!

### కాంతితో నిమిత్తం లేకుండానే శాస్త్రవేత్తల సంచలన ప్రకటన

భూమిపై జీవజాలం,మనుగడకు ఆక్సిజన్ ప్రాణావసరం. అది తయారవాలంటే వెలుతురు, సూర్యకాంతి తప్పనిసరి. సూర్యకిరణాలతో కిరణజన్య సంయోగ క్రియ ఫలితంగా మొక్కల్లో ఆక్సిజన్ తయారవుతుందని చిన్నప్పుడే చదువుకున్నాం. అలాంటిది, సముద్రగర్భంలో కొన్ని కిలోమీటర్ల లోతులో కటిక చీకటితో కూడిన ప్రదేశాల్లోనూ తొలిసారిగా ఆక్సిజన్ జాడను కనుగొన్నట్టు శాస్త్రవేత్తలు ప్రకటించడం సంచలనంగా మారింది! అక్కడ కాంతితో పని లేకుండానే ఆక్సిజన్ తయారవుతుందని తొలిసారిగా గుర్తించారు. అది కూడా కఠిన శిలల నుంచి ఉద్భవిస్తుండటం శాస్త్రవేత్తలనే అబ్బురపరుస్తోంది. ఇదెలా సాధ్యమవుతోందో తెలుసుకునేందుకు మరింత లోతైన అధ్యయనానికి వాళ్లు నడుం బిగించారు. అనంత విశ్వంలో కాంతిమయ పదార్థం కంటే చీకటిమయమైన డార్క్‌మ్యాటరే ఎక్కువన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో డార్క్‌మ్యాటర్‌లో కూడా ఆక్సిజన్ ఉనికి ఉందని, జీవం మనుగడ సాగిస్తోందని ఎంతోకాలంగా సాగుతున్న వాదనలకు కొత్త బలం చేకూరింది.

### ఎక్కడ కనిపెట్టారు?

బంగాళాదుంపల పరిమాణంలోని ముద్దల్లాంటి శిలల నుంచి స్వల్ప పరిమాణంలో ఆక్సిజన్ తయారవడాన్ని పరిశోధనలో గుర్తించారు. పసిఫిక్ మహాసముద్రంలో క్లారియన్%-%క్లిప్పర్‌టన్ జోన్ (సీసీజెడ్)లో 13,100 అడుగుల లోతులో సముద్రగర్భంలో వీటిని గుర్తించారు. ఈ శిలలు ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ ద్వారా సముద్ర జలాన్ని ఆక్సిజన్, హైడ్రోజన్‌గా విడగొడుతున్నాయి. కిరణజన్యసంయోగ క్రియ ద్వారా మాత్రమే ఆక్సిజన్ తయారవుతుందన్న సిద్ధాంతాన్ని ఇది పటాపంచలు చేసిందని స్కాటిష్ అసోసియేషన్ ప్రొఫెసర్ ఆండ్రూ స్వీట్‌మ్యాన్ చెప్పారు. ఇదెలా సాధ్యమవుతోందన్నది తేల్చేందుకు మూడేళ్ల సుదీర్ఘ ప్రాజెక్టుకు తెర తీస్తున్నట్టు ప్రకటించారు. ఇందుకోసం ఏకంగా 36,089 అడుగుల లోతు దాకా తవ్వే రిగ్గులతో రంగంలోకి దిగుతున్నారు! "ఈ 'చీకటి ఆక్సిజన్' కోసం జరిపే అధ్యయనంలో సమాధానాలు దొరికే కొద్దీ కొత్త ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీసీజెడ్ మాదిరే సముద్రగర్భంలో ఇతర చోట్లా ఇలా ఆక్సిజన్ తయారవుతోందేమో కనిపెడతాం" అని స్వీట్‌మ్యాన్ చెప్పారు.



### భూగర్భంలోనూ ఆక్సిజన్...?

సముద్ర గర్భంలోని శిలల్లోనే గాక భూమి లోలోపలి పొరల్లోనూ ఆక్సిజన్ సమృద్ధిగా ఉన్నట్టు అమెరికాలో మసాచుసెట్స్‌లోని వుడ్స్ హోల్ మెరైన్ బయోలాజికల్ లేబోరేటరీ సూక్ష్మజీవుల శాస్త్రవేత్త ఎమీల్ రఫ్ ప్రకటించడం విశేషం. కెనడా ప్రియరీ భూముల్లోని అత్యంత లోతుల్లోనూ ఆక్సిజన్ ఉందని చెప్పారాయన. కాల్గరీ వర్సిటీకి చెందిన పలువురు ప్రొఫెసర్లు కూడా దీన్ని ధ్రువీకరించారు. ఈ ఆక్సిజన్ 40 వేల ఏళ్ల క్రితమే భూమి పొరల్లోకి చేరి ఉండాలని ఒక నివేదికలో పేర్కొన్నారు. సూక్షజీవులు కూడా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తున్నట్టు గుర్తించారు. "కెనడా భూగర్భ శాంపిళ్లను ల్యాబ్‌లోని ఆక్సిజన్ పాడుచేసింది. అయినా కొత్తగా ఆక్సిజన్ పుట్టుకొచ్చింది. ఎక్కడి నుంచా అని చూస్తే ఆ నీటిలోని సూక్ష్మజీవులు కొత్తగా ఆక్సిజన్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించాం. అవి తన మనుగడ కావాల్సిన శక్తిని సమకూర్చుకోవడానికి ఒక నైట్రోజన్, రెండు ఆక్సిజన్ అణువులను రసాయనిక చర్యల ద్వారా అణుస్థాయి ఆక్సిజన్‌గా మారుస్తున్నాయి. భూగర్భ జలాల్లో ఆక్సిజన్‌పై ఆధారపడి బతికే సూక్ష్మజీవులకు అది ఈ పద్ధతిలోనే అందుతోందని రుజువైంది. మనం అసాధ్యమని అనుకున్నది సుసాధ్యమేనని ప్రకృతి నిరూపిస్తోంది" అని రఫ్ అన్నారు.

### మూడు కి.మీ. లోతులో

'చీకటి ఆక్సిజన్' జాడ కనిపెట్టేందుకు రఫ్ బృందం దక్షిణాఫ్రికాలో బంగారం, యురేనియం గనుల్లోకి వెళ్లింది. ఏకంగా 3 కి.మీ. లోతులో 120 కోట్ల ఏళ్ల నాటి శిలల్లో ఆక్సిజన్‌ను కనుగొన్నారు. రేడియోధార్మిక గుణమున్న యురేనియం అక్కడి నీటితో చర్య జరపడం వల్ల ఆక్సిజన్ తయారై ఉంటుందన్న అంచనాకొచ్చారు.

నాసా ఆసక్తి

కాంతితో నిమిత్తం లేకుండానే ఆక్సిజన్ ఉత్పత్తి సాధ్యమంటున్న తాజా పరిశోధనపై నాసా ఆసక్తి చూపుతోంది. చంద్రుని ఆవలివైపు కాంతి ప్రసారమే ఉండదు. అలాంటి చోట్ల ఈ 'శిలాజ ఆక్సిజన్' ద్వారా వ్యోమగాముల అవసరాలు తీర్చవచ్చని నాసా ఆశ పడుతోంది. మంచుతో కూడుకున్న శని, బృహస్పతి ఉపగ్రహాలు ఎన్సిలాడస్, యూరోపాలపై ఏ మేరకు పీడనం పెంచితే ఆక్సిజన్ ఉత్పత్తి చేయొచ్చా అని ఇప్పటినుంచే లెక్కలు వేస్తోంది.

# గ్రామీణ జీవనోపాధిం రయ్.. రయ్



రాష్ట్రంలో గత ఆర్థిక ఏడాది (2023-24)లో గ్రామీణ జీవనోపాధి గణనీయంగా మెరుగు పడింది. జాతీయ స్థాయిని మించి రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల ప్రజల నెలవారీ తలసరి వినియోగ వ్యయం ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య నెలవారీ తలసరి వినియోగ వ్యయంలో అంతరం భారీగా తగ్గింది. జాతీయ స్థాయిని మించి రాష్ట్రంలో ప్రజల పొదుపు సైతం ఎక్కువగానే ఉంది. ఈ ప్రగతి సాధనలో నాటి ప్రభుత్వం అమలు చేసిన నగదు బదిలీ పథకాలు కీలక పాత్ర పోషించాయి.

అమరావతి: గతఆర్థిక ఏడాదిలో మన రాష్ట్రంలో గ్రామీణ జీవనోపాధి గణనీయంగా మెరుగుపడటంతోపాటు జాతీయ స్థాయిని మించి ప్రజల నెలవారీ తలసరి వినియోగ వ్యయం ఉందని ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. రాష్ట్రంతో పాటు దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నెలవారీ తలసరి వినియోగ వ్యయంలో అంతరం తగ్గిందని చెప్పింది. ఇందుకు ఆయా ప్రభుత్వాలు గ్రామీణ ప్రజలకు నగదు బదిలీ ద్వారా పథకాలను అమలు చేయడం, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగు పరచడమే కారణమని స్పష్టం చేసింది. వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రైతుల ఆదాయం పెరిగిందని తెలిపింది. దీంతో గ్రామీణ జీవనోపాధి గణనీయంగా మెరుగు పడినట్లు నివేదిక పేర్కొంది. మధ్య ఆదాయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో 2011-12లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నెలవారీ తలసరి వినియోగ వ్యయంలో అంతరం 53 శాతం ఉండగా, 2022-23లో 39 శాతానికి తగ్గిందని, 2023-24లో 35 శాతానికి తగ్గిందని నివేదిక వెల్లడించింది. దేశంలో కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య నెలవారీ తలసరి వినియోగ వ్యయంలో అంతరం భారీగా తగ్గిందని తెలిపింది. 2009-10లో గ్రామీణ, పట్టణాల మధ్య నెలవారీ తలసరి వినియోగం వ్యయంలో అంతరం 88.2 శాతం ఉండగా, 2023-2024లో 69.7 శాతానికి తగ్గిందని పేర్కొంది. 2022-23తో పోల్చితే 2023-24లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నెలవారీ తలసరి వినియోగ వ్యయం పెరుగుదలలో ఏపీ రెండో స్థానంలో ఉందని తెలిపింది. పట్టణ నెలవారీ తలసరి వినియోగ వ్యయం కన్నా, గ్రామీణ తలసరి వినియోగం వ్యయం పెరుగుదల ఏపీలో ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. జాతీయ స్థాయిలో పొదుపు 31 శాతం ఉంటే, రాష్ట్రంలో 34 శాతం ఉందని వెల్లడించింది. దేశంలో 2022-23లో గ్రామీణ పేదరికం 7.20 శాతం ఉండగా, 2023-24లో 4.86 శాతానికి తగ్గిందని తెలిపింది. పట్టణాల్లో 2022-23లో 4.60 శాతం పేదరికం ఉండగా, 2023-24లో 4.09 శాతానికి తగ్గిందని నివేదిక పేర్కొంది.

**2022-23 కంటే 2023-24లో జాతీయ స్థాయి కంటే సగటు నెలవారీ తలసరి వినియోగ వ్యయం పెరుగుదల (రూపాయల్లో)**

| రాష్ట్రాలు | గ్రామీణ | పట్టణ | గ్రామీణ పెరుగుదల (శాతం) |
|---|---|---|---|
| కర్ణాటక | 506 | 410 | 123 |
| ఆంధ్రప్రదేశ్ | 457 | 400 | 114 |
| హరియాణ | 518 | 517 | 100 |
| కేరళ | 687 | 705 | 97 |
| బీహార్ | 286 | 312 | 92 |
| ఉత్తర ప్రదేశ్ | 290 | 355 | 82 |
| తెలంగాణ | 633 | 820 | 77 |
| ఉత్తరాఖండ్ | 362 | 482 | 75 |
| పశ్చిమ బెంగాల్ | 381 | 508 | 75 |
| తమిళనాడు | 391 | 535 | 73 |
| గోవా | 681 | 992 | 69 |
| ఇండియా సగటు | 349 | 537 | 65 |

**రాష్ట్రాల జీఎస్‌డీపీలో పొదుపు శాతం**

| రాష్ట్రం | పొదుపు (శాతం) | రాష్ట్రం | పొదుపు (శాతం) |
|---|---|---|---|
| గోవా | 49 | కేరళ | 38 |
| గుజరాత్ | 41 | ఛత్తీస్‌గఢ్ | 37 |
| హరియాణ | 40 | తెలంగాణ | 36 |
| కర్ణాటక | 39 | తమిళనాడు | 34 |
| మహారాష్ట్ర | 38 | ఆంధ్రప్రదేశ్ | 34 |
| | | హిమాచల్‌ప్రదేశ్ | 33 |
| | | ఇండియా సగటు | 31 |

**2023-24లో సగటు నెలవారీ తలసరి వినియోగ వ్యయం (రూపాయల్లో)**

| రాష్ట్రం | గ్రామీణ | పట్టణ | వ్యత్యాసం (శాతం) |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 5,327 | 7,182 | 34.8 |
| అసోం | 3,793 | 6,794 | 79.1 |
| బీహార్ | 3,670 | 5,080 | 38.4 |
| ఛత్తీస్‌గఢ్ | 2,739 | 4,927 | 79.9 |
| ఢిల్లీ | 7,400 | 8,534 | 15.3 |
| గోవా | 8,048 | 9,726 | 20.8 |
| గుజరాత్ | 4,116 | 7,175 | 74.3 |
| హరియాణ | 5,377 | 8,428 | 56.7 |
| హిమాచల్ ప్రదేశ్ | 5,825 | 9,223 | 58.3 |
| జార్ఖండ్ | 2,946 | 5,393 | 83.1 |
| కర్ణాటక | 4,903 | 8,076 | 64.7 |
| కేరళ | 6,611 | 7,783 | 17.7 |
| మధ్యప్రదేశ్ | 3,441 | 5,538 | 60.9 |
| మహారాష్ట్ర | 4,145 | 7,363 | 77.6 |
| ఒడిశా | 3,357 | 5,825 | 73.5 |
| పంజాబ్ | 5,817 | 7,359 | 26.5 |
| రాజస్థాన్ | 4,510 | 6,574 | 45.8 |
| తమిళనాడు | 5,701 | 8,165 | 43.2 |
| తెలంగాణ | 5,435 | 8,978 | 65.2 |
| ఉత్తరాఖండ్ | 5,003 | 7,486 | 49.6 |
| ఉత్తర ప్రదేశ్ | 3,481 | 5,395 | 55.0 |
| పశ్చిమ బెంగాల్ | 3,620 | 5,775 | 59.5 |
| ఇండియా సగటు | 4,122 | 6,996 | 69.7 |

## అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడిన నిందితులకు క్షమాభిక్ష




వాషింగ్టన్ : పోలీసులపై దాడికి పాల్పడిన వారితో సహా జనవరి 6న అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడిన నిందితులకు అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష జారీ చేశారు. 47వ అధ్యక్షునిగా ట్రంప్ వైట్‌హౌస్‌కి తిరిగి వచ్చిన తర్వాత సోమవారం తన మొదటి అధికారిక చర్యగా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. సుమారు 1500 మందికి క్షమాభిక్ష జారీ చేయడంతో పాటు మరో 14 మందికి శిక్షను తగ్గించారు. ట్రంప్ చర్య పోలీసులపై హింసాత్మక దాడులకు పాల్పడిన వ్యక్తులను జైలు నుండి విడుదల చేయడానికి మార్గాన్ని సుగమం చేసింది. 2020 ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ట్రంప్ మద్దతుదారులు పోలీసులను గాయపర్చడంతో పాటు అమెరికా అధ్యక్ష భవనంపై దాడికి యత్నించిన సంగతి తెలిసిందే. వీళ్లు బందీలు అని వైట్‌హౌస్‌లోని తన వ్యక్తిగత కార్యాలయంలో పేపర్స్‌పై సంతకం చేస్తూ ట్రంప్ పేర్కొన్నారు. త్వరలోనే పలువురికి విముక్తి లభిస్తుందని అన్నారు. 2020 జనవరి 6 నాటి దాడి చరిత్రను తిరగరాసేలా ట్రంప్ చేసిన సంవత్సరాల తరబడి ప్రచారానికి ఈ క్షమాపణలు పరాకాష్ట. ఈ దాడిలో 100 మందికి పైగా పోలీసు అధికారులు గాయపడ్డారు. రాడ్లు, బ్యాట్‌లు, పెప్పర్ స్ప్రేతో ట్రంప్ మద్దతుదారులు భద్రతా బలగాలను చుట్టుముట్టాయి. క్షమాభిక్ష ఊహించినదే అయినప్పటికీ.. ఉత్తర్వులు జారీ చేసిన వేగం, పరిధి దేశ చరిత్రో చీకటి రోజులలో ఒకటిగా వర్ణించిన అధ్యక్ష భవనంపై దాడి నిందితులను జవాబుదారీగా ఉంచేందుకు న్యాయశాఖచేసిన ప్రయత్నాన్ని ట్రంప్ చర్య నాశనం చేసింది.ల

# మోనికా ఓ మై డార్లింగ్..!



ఢిల్లీ : మోనికా ఓ మై డార్లింగ్..! అంటూ ఇండియన్ నేవీ బృందం చేస్తున్న డ్యాన్స్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్లో విన్యాసాలు చేసేందుకు భారత నావికాదళం బృందం సభ్యులు ప్రాక్టీస్ చేస్తున్నారు. అయితే ఎర్రకోట ముందు రిపబ్లిక్ డే పరేడ్ రిహార్సల్ విరామ సమయంలో ఉత్సాహం, వినోదాన్ని జోడిస్తూ నేవీ బృందం మోనికా ఓ మై డార్లింగ్ పాటకు డ్యాన్స్ చేస్తూ కనిపించారు. రిపబ్లిక్ డే పరేడ్‌లో బ్యాండ్ వాయించే నేవీ గ్రూప్ సభ్యులు మోనికా ఓ మై డార్లింగ్ సాంగ్ రిథమ్‌కు తగ్గట్లు స్టెప్పులేశారు. ప్రస్తుతం సంబంధిత వీడియోలు నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి. 2022లో బాలీవుడ్‌లో వాసన్ బాల డైరెక్షన్‌లో రాజ్‌కుమార్‌రావు, హ్యూమాఖురేషి, రాధికా ఆప్టే కీలక పాత్రల్లో మోనికా ఓ మై డార్లింగ్ సినిమా క్రైమ్ కామెడీ కథగా తెరకెక్కింది. ఈ సినిమాలో అంచిత్ థక్కర్ నేపథ్య సంగీతం డిఫరెంట్‌గా ఉంది. ఓల్డ్ మెలోడీ థీమ్‌లో సాగే మ్యూజిక్ ఆయా సన్నివేశాలకు కొత్తదనం తెచ్చింది. నేవీ బృందం డ్యాన్స్ వేసింది కూడా ఈ సినిమాలోని పాటకే. ని

## ఢిల్లీలో గెలుపే టార్గెట్.. బీజేపీ రెండో మేనిఫెస్టో విడుదల




ఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఎలాగైనా విజయం సాధించాలనే క్రమంలో ఓటర్లకు కీలక హామీలు ఇస్తున్నాయి. ఇప్పటికే ఆప్, కాంగ్రెస్ హామీలు ఇవ్వగా తాజాగా బీజేపీ మరో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే నిరుపేద విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలు స్పీడ్ పెంచాయి. ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. మరోవైపు.. ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు పార్టీలు పలు హామీలు ఇస్తున్నాయి. ఇక, తాజాగా బీజేపీ రెండో మేనిఫెస్టోలను విడుదల చేసింది. ఈ క్రమంలో బీజేపీ అధికారంలోకి వస్తే నిరుపేద విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు 'సంకల్ప పత్రం' విడుదల చేశారు ఎంపీ అనురాగ్ ఠాకూర్. అలాగే, ఢిల్లీలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటనలో తెలిపారు. దీంతో?, విద్యార్థులకు బీజేపీ భారీ ఆఫర్ ప్రకటించింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ మొదటి మేనిఫెస్టోను ప్రకటించింది. 'సంకల్ప పత్రం' పార్ట్-1 పేరుతో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే.. గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్పీజీ (%ూా+ ంబఎంఅఎ%) సిలిండర్లను రూ.500కే ఇస్తామని పేర్కొన్నారు. 'మహిళా సమృద్ధి యోజన' కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. వీటితోపాటు ప్రస్తుతం ఉన్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

### ఢిల్లీ ప్రజలపై బీజేపీ హామీల వర్షం

### మేనిఫెస్టో ఇలా..

గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం. ఆరు పౌష్టికాహార కిట్లు. ప్రస్తుతం ఇస్తున్న మొదటి సంతానం సమయంలో రూ.5వేలు, రెండో సంతానానికి రూ.6వేలకు ఇవి అదనం 'మహిళా సమృద్ధి యోజన' కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు. దీనికి అదనంగా రూ.5లక్షల ఆరోగ్య కవరేజీ పేద కుటుంబీలకు రూ.500లకే ఎల్పీజీ సిలిండర్, ప్రతి హెూలీ, దీపావళి (ఒకటి చొప్పున) పండగల సమయంలో ఉచితంగా గ్యాస్ సిలిండర్ 60-70ఏళ్ల వయోవృద్ధులకు రూ.2500 పెన్షన్, 70ఏళ్ల పైబడిన వారికి రూ.3000 జేజే క్లస్టర్లలో అటల్ క్యాంటీన్‌ల ఏర్పాటు. రూ.5కే భోజనం సంక్షేమ పథకాల అమల్లో వస్తున్న అవినీతి ఆరోపణలపై దర్యాప్తు

## ఇందిరమ్మ రాజ్యం కాదు.. తోడేళ్లలా ప్రాణం తీసే సర్కార్







హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పాలనపై మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదిది.. తోడేళ్ళలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమిది! అంటూ ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా రైతుల ఆత్మహత్యలపై స్పందించారు. ఈ సందర్భంగా కేటీఆర్..'ఒకే రోజు నలుగురిని పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది! రైతు రాజ్యం కాదిది..రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిది!. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదిది.. తోడేళ్ళలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమిది!. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు. రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి. వారి కన్నీళ్లే కపట సర్కార్ ను కూల్చి వేస్తాయి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మొండిఘటం మరో చరిత్ర!



వివాదాలు. విమర్శలు. అభిశంసనలు. కోర్టు కేసులు. రుజువైన క్రిమినల్ నేరాలు. సొంత పార్టీలోనే విమర్శలు. మొత్తంగా రాజకీయ భవితవ్యంపైనే నీలినీడలు. హత్యాయత్నాలు. ప్రత్యర్థుల ప్రచార హెూరు. వీటన్నింటినీ తట్టుకుంటూ 78 ఏళ్ల వయసులోనూ మరోసారి అమెరికా అధ్యక్షునిగా గెలిచి చూపించిన మొండి ఘటం డొనాల్డ్ ట్రంప్. ఆ ఘనత సాధించిన అత్యంత వృద్ధునిగా రికార్డు సృష్టించి విమర్శకుల నోళ్లు మూయించారు. రెండుసార్లూ ట్రంప్ ఓడించిన డెమొక్రాట్ ప్రత్యర్థులు మహిళలే కావడం విశేషం. 2016 అధ్యక్ష ఎన్నికల్లో హిల్లరీ క్లింటన్‌ను ఓడించగా ఈసారి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై ఆయన ఘనవిజయం సాధించారు.

### కష్టకాలాన్ని దాటి...

నిజానికి గత నాలుగేళ్లూ ట్రంప్‌కు కష్టకాలంగానే గడిచాయి. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమితో ఆయనకు సమస్యలు మొదలయ్యాయి. ఆ ఓటమిని ఒప్పుకోకపోవడమే గాక బైడెన్‌కు అధికార పగ్గాలు అప్పగించేందుకు కూడా ట్రంప్ నిరాకరించారు. బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు 2021 జనవరి 6న కాంగ్రెస్ సంయుక్త భేటీ జరుగుతున్న క్యాపిటల్ హిల్‌పైకి మద్దతుదారులను దాడికి ఉసిగొల్పి ప్రపంచాన్నే నివ్వెరపరిచారు. ఆ క్రమంలో చోటుచేసుకున్న హింసాకాండ ఇటీవలి దాకా కేసుల రూపంలో ట్రంప్‌ను వెన్నాడింది. తర్వాత హష్ మనీ ఉదంతంలో క్రిమినల్ కేసును ఎదుర్కొన్నారు. న్యాయ విచారణకు హాజరైన ఏకైక మాజీ అధ్యక్షునిగా చెత్త రికార్డునూ మూటగట్టుకున్నారు. హష్ మనీ కేసులో దోషిగానూ రుజువయ్యారు. అలా నేరస్తునిగా ముద్రపడ్డాక అధ్యక్షుడైన తొలి నేతగా కూడా నిలిచారు! డెమొక్రాట్ల అభ్యర్థిగా బైడెన్ తప్పుకుని కమలా హారిస్ తెరపైకి రావడంతో పోరు హెూరాహెూరీగా సాగడం ఖాయమంటూ అంచనాలు వెల్లువెత్తాయి. అందుకు తగ్గట్టే ఆమెతో జరిగిన ఏకైక అధ్యక్ష డిబేట్‌లో ట్రంప్ పూర్తిగా తేలిపోయారు. అయినా ఎక్కడా వెనక్కు తగ్గలేదు. అభిమానుల తిరుగులేని మద్దతు ఆయనకు పెట్టనికోటగా నిలిచింది. ప్రచార క్రమంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం సంచలనం రేపింది. దుండగుని తూటా ఆయన చెవిని గాయపరుస్తూ దూసుకెళ్లడంతో ప్రాణాపాయం త్రుటిలో తప్పింది. అలాంటి సమయంలోనూ పిడికిలి బిగించి 'ఫైట్, ఫైట్'అని నినదిస్తూ ట్రంప్ ప్రదర్శించిన మొక్కవోని ధైర్యం అమెరికన్లను ఆకట్టుకుంది. ఆయన అమెరికా ఫస్ట్ నినాదం ఓటర్లను మరోసారి ప్రభావితం చేసింది. వలసలపై ఉక్కుపాదం మోపుతానని, ఆర్థిక అవ్యవస్థను చక్కదిద్దుతానని, చైనాకు ముకుతాడు వేస్తానని, యుద్ధాలకు తెర దించుతానని, మొత్తంగా అమెరికాను తిరిగి గొప్ప దేశంగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీలు విపరీతంగా ఆకట్టుకున్నాయి. వాటిముందు హారిస్ ఆఫ్రో ఆసియన్ మూలాలు, ప్రచార వ్యూహాల వంటివేవీ పని చేయలేదు. గత నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఏకపక్ష విజయం సాధించారు. అమెరికాలో కెనడా 51వ రాష్ట్రంగా మారితే మేలనడం, చైనాపై టారిఫ్‌లు తప్పవని హెచ్చరించడం, గ్రీన్‌లాండ్‌ను, పనామా కాల్వను స్వాధీనం చేసుకుంటానని, గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తానని ప్రకటించడం ద్వారా తన పాలన ఎలా ఉండనుందో సంకేతాలిచ్చారు. ఈ నేపథ్యంలో అధ్యక్షునిగా రెండో విడతలో ట్రంప్ ఏమేం చేస్తారో, ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారోనని ప్రపంచ దేశాలన్నీ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నాయి.

### ఆది నుంచీ...

ట్రంప్ 1946 జూన్ 14న న్యూయార్క్ లోని క్వీన్స్‌లో మేరీ ఫ్రెడ్ దంపతులకు జన్మించారు. ఐదుగురు సంతానంలో నాలుగోవాడు. పెన్సిల్వేనియా వర్సిటీలో ఫైనాన్స్‌లో డిగ్రీ చేశారు. 1971లో తండ్రి నుంచి రియల్టీ వ్యాపార బాధ్యతలను స్వీకరించారు. హెూటల్స్, రిసార్టులు, నిర్మాణంతో పాటు క్యాసినోలు, గోల్ఫ్ కోర్సులు తదితరాల్లోకీ విస్తరించారు. రియాలిటీ టీవీ షో ద్వారా దేశవ్యాప్తంగా పాపులరయ్యారు. ట్రంప్‌కు మూడు పెళ్లిళ్లయ్యాయి. మోడల్, క్రీడాకారిణి ఇవానా జెలింకోవాకు 1990లో విడాకులిచ్చారు. వారికి డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఇవాంకా, ఎరిక్ జన్మించారు. 1993లో మార్లా మేపుల్స్‌ను పెళ్లాడి టిఫానీకి జన్మనిచ్చారు. 1999లో ఆమెకు విడాకులిచ్చి 2005లో స్లొవేనియా మోడల్ మెలానియాను పెళ్లాడారు. వారి సంతానం బారన్ విలియం ట్రంప్.

# తప్పు ఎవరిది.. శిక్ష ఏమిటి?



దేశాన్ని అట్టుడికించిన కేసులో కోర్టు తీర్పు వెలువడింది. తీరా తీర్పు సైతం ఆ కేసులానే చర్చకు దారి తీస్తోంది. కోల్‌కతాలోని ఆర్.జి. కర్ ఆస్పత్రిలోని సెమినార్ గదిలో విశ్రాంతి తీసుకుంటున్న జూనియర్ డాక్టర్‌పై గత ఆగస్ట్ 9న జరిగిన దారుణ హత్యాచార ఘటనపై తాజా తీర్పు సహేతుకం కాదనే విమర్శ వినిపిస్తోంది. ఆస్పత్రిలో వాలంటీర్‌రైన సంజయ్ రాయ్ భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద నేరస్థుడంటూ శనివారమే కోర్ట్ ప్రకటించేసింది. కానీ, ఈ కేసులో అతనికి ఉరిశిక్ష బదులుగా యావజ్జీవ కారాగారవాస శిక్ష మాత్రమే విధిస్తున్నట్టు సియాల్దాలోని అడిషనల్ జిల్లా, సెషన్స్ కోర్ట్ సోమవారం తీర్పు చెప్పేసరికి మళ్ళీ తేనెతుట్టె కదిలింది. బెంగాల్‌లోని మమతా బెనర్జీ సర్కారే కాక, అటు కేంద్ర నేరదర్యాప్తు సంస్థ (సీబీఐ), ఇటు బాధితురాలి కుటుంబం సైతం నేరస్థుడికి ఉరిశిక్ష విధించాలంటూ వాదించింది. కానీ, అంతటి తీవ్ర శిక్ష విధించేందుకు హేతుబద్ధత లేదంటూ కోర్ట్ వ్యాఖ్యానించడం గమనార్హం. దాంతో, మహిళా లోకంలో, బాధిత, వైద్య వర్గాల్లో అసహనం కట్టలు తెంచుకుంది. సామాజిక మాధ్యమాల్లోని దృశ్యాలే అందుకు నిదర్శనం. హత్యాచారానికి గురైన ఆడకూతురు, ఆమె కుటుంబం బాధను ముగ్గురు ఆడపిల్లలకు తల్లినైన తాను అర్థం చేసుకోగలనంటూ నేరస్థుడి తల్లే స్వయంగా అనడం గమనార్హం. కన్నకొడుకైనా సరే నేరం రుజువైతే, శిక్ష పడాల్సిందేనని ఆ మాతృమూర్తి అన్న మాటలు జరిగిన ఘటన రేపిన భావోద్వేగాలను గుర్తు చేస్తుంది. పైపెచ్చు, ఆగస్ట్ 9 తర్వాత బెంగాల్‌లో అయిదు హత్యాచార ఘటనల్లో, మైనర్లపై దారుణానికి పాల్పడ్డ నేరస్థులకు 'పోక్సో' కోర్టులు ఏకంగా మరణశిక్షే విధించాయి. అందుకే, ఈ కేసులోనూ నేరస్థుడికి ఉరిశిక్ష పడుతుందనీ, పడాలనీ బలమైన భావన వ్యాపించింది. అయితే జరిగింది వేరు. బెంగాల్‌నే కాక అప్పట్లో భారత్ మొత్తాన్నీ కదిలించిన ఈ ఘటనలో బాధిత కుటుంబానికి రూ. 17 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే, ఈ ఘటన ఉరిశిక్ష విధించాల్సినంత అత్యంత అరుదైన కేసు ఏమీ కాదంటూ కోర్ట్ వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. బెంగాల్ ఏలిక మమతా బెనర్జీ సైతం తీర్పుతో సంతృప్తికరంగా లేమంటూ కుండబద్దలు కొట్టేసి, తీర్పుపై హైకోర్టుకు వెళతామని తేల్చేశారు. సర్వసాధారణంగా నేరం తాలూకు తీవ్రత, సమాజంపై దాని ప్రభావం, నేరస్థుడి గత చరిత్ర, ప్రవర్తన లాంటివన్నీ మరణశిక్ష విధింపునకు ప్రాతిపదిక అవుతాయి. అయితే, గౌరవ న్యాయస్థానం తన ముందున్న సాక్ష్యాధారాలను బట్టి మాత్రమే ఎలాంటి తీర్పునైనా ఇస్తుంది. తీర్పు చెబుతూ న్యాయమూర్తి సైతం ఆ మాటే అన్నారు. అంతేతప్ప, మీడియాలో సాగుతున్న ప్రచారం సహా ఇతరేతర కారణాలను బట్టి శిక్షపై నిర్ణయం తీసుకోవడం జరగదు. కాబట్టి, తగినంత బలమైన సాక్ష్యాధారాలు లేనందు వల్లనే ఈ కేసులో నేరస్థుడికి కోర్ట్ మరణశిక్ష విధించలేదా అన్నది ఆలోచించాల్సిన అంశం. తీర్పు పూర్తి పాఠం అందుబాటులోకి వచ్చిన తర్వాత కానీ ఆ అంశంపై మరింత స్పష్టత రాదు. ఆస్పత్రి సిబ్బంది భద్రత కోసం పనిచేయాల్సిన వాలంటీర్ రాయ్ అసలు తన ఉద్యోగ ధర్మాన్నే మంటగలిపి, కాపాడాల్సిన డాక్టర్‌నే కాటేశాడన్నది చేదు నిజం. అతడు చేసిన నేరం ఘోరం, హేయమన్నదీ నిర్వివాదాంశం. అయితే, హత్యాచారానికి పాల్పడ్డ సదరు నేరస్థుడు జీవితంలో మారే అవకాశం లేదంటూ ప్రాసిక్యూషన్ బలంగా వాదించలేక పోయింది. ఆ మాటను నిరూపించలేక పోయింది. అది కూడా శిక్ష విషయంలో నేరస్థుడికి కలిసొచ్చిందని నిపుణుల మాట. కోల్‌కతా కేసు దర్యాప్తు ఆది నుంచి అనుమానాలకు తావివ్వడం దురదృష్టకరం. నిజానిజా లేమో కానీ, అత్యంత హేయమైన ఈ ఘటనలో శిక్షపడ్డ నేరస్థుడే కాక, ఇంకా పలువురి హస్తం ఉంద నేది అందరి నోటా వినిపిస్తున్న మాటే. స్థానిక పోలీసుల నుంచి చివరకు సీబీఐ చేతుల్లోకి దర్యాప్తు వెళ్ళినా జనంలో అనుమాన నివృత్తి కాలేదన్నది నిష్ఠురసత్యం. సీసీ టీవీ దృశ్యాల్లో 68 దాకా రాకపోకలు కనిపించినా, రాయ్ ఒక్కరినే గుర్తించారన్న ఆరోపణలే అందుకు సాక్ష్యం. పనికి మాలిన రీతిలో దర్యాప్తు జరిగిందనీ, పలుకుబడి గల బడాబాబులు తప్పించుకున్నారనీ, ఆఖరికి ఒకడే నేర స్థుడని తీర్మానించి యావజ్జీవ ఖైదుతో సరిపెట్టారనీ విమర్శలు వెల్లువెత్తడానికి కారణమూ అదే. ఆర్.జి. కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ సహా పలువురి వ్యవహారశైలి, ఆశ్రిత పక్ష పాతం, అవినీతి ఆరోపణలు, ఆస్పత్రి యంత్రాంగం పనితీరు, వగైరా... ఎన్నో ప్రశ్నల్ని ముందుకు తెచ్చాయి. సాక్ష్యాధారాల తారుమారు యత్నంలో ప్రిన్సిపాల్‌ను సీబీఐ అరెస్ట్ చేసినా, నిర్ణీత 90 రోజుల వ్యవధిలో ఛార్జ్‌షీట్ దాఖలు చేయకపోయే సరికి నిష్పూచీగా ఆయన బయటకొచ్చారంటే మన నిఘా, దర్యాప్తు సంస్థలు ఎంత ఘనంగా పనిచేస్తున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కీలకమైన మరో విషయం - ఈ ఘటనకు కారణమైన పరిస్థితులు. ప్రగతి బాటలో ముందున్నా మనే దేశంలో... పనిప్రదేశాల్లో సైతం మహిళలకు రక్షణ కొరవడడం, ఉద్యోగస్థలాలు స్త్రీలకు సురక్షితంగా లేకపోవడం శోచనీయం. కోల్‌కతా ఘటనతో పార్టీలు, ప్రజలు కదం తొక్కిన మాట నిజమే కానీ, ఇప్పటికైనా ఈ పరిస్థితుల్ని సమూలంగా మార్చాల్సిన అవసరం పాలకులకుంది. అవినీతి పంకిలమై, లోపభూయిష్ఠంగా నడుస్తున్న అనేక వ్యవస్థల్ని చక్కదిద్దాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లోనే కోర్టులు ఉన్నంతలో సత్వర న్యాయం అందించడం, ప్రజాభిప్రాయం కన్నా ప్రత్యక్ష సాక్ష్యాలే ప్రాతి పదికగా తీర్పులివ్వడం ఆహ్వానించదగ్గదే. అయితే, చాలా సందర్భాల్లో న్యాయం చెప్పడమే కాదు... న్యాయమే చేస్తున్నట్టు కనిపించడం ముఖ్యం. ఈ కేసులో అది జరిగిందా అన్నదే పలువురి ప్రశ్న.

# బహుజనులు రాజకీయ బానిసలేనా!



భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా ఎన్నో విషయాలలో మార్పు కానరాకుండానే ఉంది. కాలంతో పాటు శాస్త్ర, సాంకేతికపరమైన అంశాలలో అనేక వినూత్నమైన సంస్కరణలు జరుగుతున్నాయి. కానీ జనాభాలో దిక్సూచిగా, అనేక కులవృత్తులకు పునాదిగా, అన్ని వర్గాలను ఆదరించే జనక్షేత్రమైన బహుజనుల జీవితాలలో మాత్రం ఎలాంటి నూతన మార్పులు చోటుచేసుకోవడంలేదు. తరాలు మారుతున్నా బహుజన జాతుల తలరాతల్లో మాత్రం ఎలాంటి కొత్త సంస్కరణలకు బీజం పడటం లేదు. వందల సంవత్సరాల క్రితం నుండి వంశపారంపర్యంగా వస్తున్న కులవృత్తులనే నమ్ముకుని తమ జీవితాలను వెళ్లబుచ్చుతున్నారు. బహుజనుల జాతులు ఎన్నో సంవత్సరాలుగా సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా చతికలపడి సతమతమవుతున్న విషయం గ్రహించిన పాలక పక్షాలు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నాయి. దాదాపు 300 సంవత్సరాల క్రితమే బహుజన కులాలు అగ్రవర్ణాల ఆగడాలకు, అఘాయిత్యాలకు ఆగమవుతుంటే అందరినీ ఏకతాటిపై సంఘటితం చేసి భూస్వాముల, పెత్తందారుల అధిపత్యాన్నీ బద్దలుకొట్టి, నిజాం పాలకుల గుండెల్లో రైలు పరిగెత్తించిన సర్వాయిపాపన్న గౌడ్ ఆత్మవిశ్వాసం, బహుజనుల బతుకుల్లో మార్పుకై యుద్ధం చేసిన వీరుడు బత్తిని మొగిలయ్యగౌడ ధీరత్వం ఇలా ఎంతో మంది బహుజనయోధుల చరిత్రలు ఉన్న ఈ అణగారిన వర్గాలకు ఐక్యత రాకుండానే ఉంది. దీనికి కారణం ఎవరూ అనేది అంతుచిక్కని ప్రశ్నగానే మిగులుతుంది! బహుజన జాతి అంటే గౌడ, మంగళి, కుమ్మరి, కమ్మరి, ముదిరాజులు, రజకులు ఇలా చెప్పుకుంటే దాదాపు వందకు పైగా కులాల క్షేత్రం. కులవృత్తిలో తమ బతుకుదెరువును వెతుక్కుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నిరుపేదల సమూహం. జ్యోతిరావు పూలే, పెరియార్ ఇలా ఎంతో మంది మేధావులు, విజ్ఞానవంతులు ఎన్నో సామాజిక, సిద్ధాంతపరమైన పోరాటాలు చేసిన బహుజనుల బతుకుల్లో వెలుగులు పూర్తి స్థాయిలో రాలేదు. జనాభాలో 25 శాతానికి పైగా ఉన్న బహుజనుల ఉనికి ఏ చోట పూర్తి స్థాయిలో ఉండకపోవడం చాలా బాధాకరం. కేవలం ఓట్ల, సీట్ల ప్రాతిపదికనే బహుజన వర్గాలను బానిసలుగా మార్చి అవసరానికి వాడుకొని అగ్రవర్ణాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల వేళ వందల హామీలు ఇస్తూ బహుజన జాతుల మద్దతును కూడగట్టుకొని ఆ తర్వాత హామీల ఆచూకీ లేకుండా చేస్తున్నారు. బహుజనులను కేవలం అగ్రవర్ణాల ఆధిపత్యానికి బాటలు వేసే ఓట్ల బానిసలుగా చూస్తున్నారే తప్ప వారి తరాల ఉన్నతికి, సంక్షేమానికై ఎవరూ ప్రణాళికలు చేయడం లేదు. బహుజనుల ఒక్కో కులానికి ఒక్కో కులసంఘం ఉంది. అవన్నీ ఏకతాటిపైకి వచ్చి సమష్టి కృషితో పోరాటాలు చేస్తేనే బహుజనుల్లో మార్పు తథ్యమని బిసి మేధావుల అభిప్రాయం. అగ్రవర్ణాలు తమ రాజకీయ భవిష్యత్తుకు బిసిలను బలగాలుగా చూస్తున్నారు. ఆ బలగాలు రాజ్యాధికార బావుటాను ఎగరవేయడంలో సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని బహుజన విజ్ఞానవంతులు ఆలోచన. అగ్రవర్ణాలు ఉన్నతమైన శాసించే పదవుల్లో ఉంటూ బిసిలను ఆశించే క్రింది స్థాయి పదవులకే పరిమితం చేసి అవమానపరుస్తూ, మనోవేదనకు గురిచేసే మాటలు మాట్లాడుతున్నా తీరు నేటి పరిస్థితుల్లో మనందరం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే స్వార్థపూరితమైన ఆలోచనాలకు స్వస్తి పలికి, నిస్వార్థంగా అన్ని సంఘాలు సమష్టిగా శ్రమిస్తే బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయవచ్చని పలు సంఘాలు కోరుకుంటున్నాయి. ప్రలోభాలకు, మోసపూరిత మాటలకు బానిసలు కాకుండా భవిష్యత్ బిసి తరాల ఉన్నతికై ఆలోచనాలు చేయాల్సిన అవసరం ఉంది. కనుమరుగు అవుతున్న బహుజన జాతుల కులవృత్తుల పరిరక్షణకై సమగ్రమైన, పటిష్టమైన సంస్కరణలు చేసేలా పోరాటలు చేయాల్సి ఉంది. చట్టసభల్లో కూడా బహుజనులకై సముచిత స్థానం కల్పించే దిశగా నూతన సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉంది.